www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 24 మే 2025
సంపుటి :06 సంచిక : 353 , పేజీలు : 12 వెల:రూ.5/-

## జొన్నల రైతులకు భరోసా కల్పించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు మే 23:**
రైతులు ఎవరో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వంతో మాట్లాడి జొన్నలు కొనుగోలు చేయించే బాధ్యత నాది శుక్రవారం జైనథ్

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

- సామాజిక సమస్యలపై స్పందించిన అందాల భామలు

**హైదరాబాద్,మే23( వెలుతురు):** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో



## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

- ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం
- ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు
- ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారుదేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత




## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పాలేరు సాగర్ అండర్ టన్నెల్ (యూటీ) పనులను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ వెలుతురు మే 23:** ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార

## ఎన్నికలప్పుడే రాజకీయాలు...
# అందరినీ కలుపుకుని పోతా

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి





**సంగారెడ్డి,మే 23( వెలుతురు):** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని




## తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి హైదరాబాద్ కి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రకటించిన కేంద్ర మంత్రి కుమార స్వామి గారికి ధన్యవాదాలు

-మంత్రి పొన్నం ప్రభాకర్



## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

- రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్



**హైదరాబాద్,మే 23( వెలుతురు):** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్

## కవిత లేఖపై స్పందించాల్సిన అవసరం లేదు


- డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని
- కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 23( వెలుతురు):** కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ-డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని

## మళ్లీ జడలు విప్పుతున్న
# కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



**విజయవాడ/హైదరాబాద్,మే 23( వెలుతురు):** యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో

## రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

- కనిమొళి సారథ్యంలో ప్రత్యేక విమానంలో మాస్కో చేరిక
- మధ్యలో డ్రోన్ దాడులతో విమానానికి అంతరాయం



**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):** భారతదేశ ఎంపిల బృందం వెళ్లుతున్న ప్రత్యేక విమానం మార్గమధ్యంలో డ్రోన్ దాడికి గురైంది. పహల్గాం ఉగ్రదాడి , ఇందుకు ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో పాకిస్థాన్ నిజరూపాన్ని తెలియచేసేందుకు సంకల్పించింది. దేశంలోని పలు రాజకీయ పార్టీల ఎంపిలతో కూడిన బృందాలు వేర్వేరుగా

## ఐదేళ్ల జగన్ హయాంలో
# ఎన్నడూ లేని విధ్వంసం

- దీన్నిచక్కబెట్టేందుకు కనీసం పదేళ్లు పట్టేలా ఉంది
- ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేస్తూ వెళుతున్నాం
- 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు
- బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు
- కేంద్రం అనుమతివ్వగానే పనులు ప్రారంభిస్తాం
- గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపిని మార్చబోతున్నాం
- అమరావతిని రాజధానిగా నోటిఫైచేయాలని కోరాం
- మీడియా సమావేశంలో చంద్రబాబు వెల్లడి



**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):** వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముందెన్నడూ లేని విధంగా విధ్వంసం జరిగిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వైసీపీ చేసిన విధ్వంసానికి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే పదేళ్లు పడుతుందని తెలిపారు. ఒక్కో రంగాన్ని ప్రక్షాళన చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీలు అవుతున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రాష్ట్ర సమస్యలను ఆయన కేంద్ర మంత్రులకు వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరంపై సీఆర్

# అవును నేనే లేఖ రాసా

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 23(వెలుతురు):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ-. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికినట్టయ్యిందన్నారు. 'నేను

(మొదటి పేజీ తరువాయి..)

## జొన్నల రైతులకు భరోసా కల్పించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆదివారం మార్కెట్ కి వచ్చి



జొన్న పంటలు అమ్మడానికి వచ్చి ఐదారు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి చాలా బాధాకరమన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులతో పాటు హైదరాబాద్ ఉన్నత స్థాయి అధికారులకు మాట్లాడడం జరిగిందన్నారు. అవసరమైతే రాత్రి సైతం కొనుగోలు చేపట్టాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అకాల వర్షంతో తీసుకొచ్చిన జొన్నలు తడిసిపోవడంతో రైతులు కు ఇబ్బందుల అవుతాయన్నారు. రైతులకు ఉన్నటువంటి ఇబ్బందులను దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ప్రాంతాల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. అయితే కొంతమంది దళారులు పక్క మహారాష్ట్ర నుండి జొన్నలు తెస్తున్నారని సమాచారం వచ్చింది అన్నారు. వేల క్వింటాల జొన్నలు మహారాష్ట్ర నుంచి వచ్చిన కారణంగా మన రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర నుంచి జొన్నలు వస్తున్నాయని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులంతా కూడా ఈ యొక్క కొనుగో కేంద్రాలను సద్విని చేసుకోవాలన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నాయని వీలైనంత త్వరగా జొన్నలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయాల్ శంకర్ భరోసా కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన డేట్ల ప్రకారం జొన్నలు మార్కెట్ కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. మార్కెట్ యాడ్ వచ్చిన రైతులకు గత కొన్ని రోజులుగా పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈరోజు గౌరవ ఎమ్మెల్యే స్వయంగా రైతులకు భోజనం వడ్డించడం జరిగింది, కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి. అశోక్ రెడ్డి. రాకేష్ రెడ్డి. సుభాష్. ప్రతాప్. రమేష్. ఆకుల ప్రవీణ్ తదితరులు.

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గత ఏడాది కురిసిన



భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ ( యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి హైదరాబాద్ కి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రకటించిన కేంద్ర మంత్రి కుమార స్వామి గారికి ధన్యవాదాలు

**హైదరాబాద్ వెలుతురు మే 23:**

ప్రధానమంత్రి ఈ డ్రైవ్ పథకం కింద హైదరాబాద్ కి రెండు వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమార స్వామి ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈవీ పాలసీ తీసుకొచ్చిందని 100 శాతం టాక్స్ మినహాయింపు చేస్తున్నామని పేర్కొన్నారు. దాంతో పాటు హైదరాబాద్ నగరంలో ఓఆర్ఆర్ లోపల నడిచే ఆర్టీసీ బస్సులను పూర్తిగా 2800 ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి గతంలో కేంద్ర మంత్రి కుమార స్వామి ని కలిసి ఎలక్ట్రిక్ బస్సులకు సహకరించాలని విజ్ఞప్తి చేశామని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి నీ పరిగణన లోకి తీసుకొని హైదరాబాద్ నగరానికి ప్రధాన మంత్రి ఈ డ్రైవ్ పథకం కింద రెండు వేల బస్సులు కేటాయిస్తామని తెలపడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మిగిలిన 800 ఎలక్ట్రిక్ బస్సులు కూడా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు...అందరినీ కలుపుకుని పోతా

అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,- పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు-న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ-టె-న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ పార్టీ ఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమిషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ-చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్-ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.


## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

# రష్యాకు చేరుకున్న భారత ఎంపిల బృందం

బయలుదేరాయి. కాగా డిఎంకె నాయకురాలు, ఆ పార్టీ ఎంపి , కరుణానిధి కుమార్తె కనిమొళి నాయకత్వంలోని ఎంపిల బృందం వెళు తున్న విమానానికి తృటిలో ముప్పు తప్పింది. ఈ ఘటన గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిందని డిఎంకె ఎంపి సన్నిహిత వర్గాలు చెన్నైలో తెలిపాయి. డ్రోన్ దాడితో విమానం గాలిలో చాలా సేపు చక్కర్లు కొట్టింది. పైలట్ ఇతర సిబ్బంది అతికష్టం మీద దీనిని అదుపులోకి తీసుకువచ్చింది. ఈ క్రమంలో ముప్పావు గంట ఆలస్యంతో విమానం మాస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగింది. తమ ఎంపి ఇతరులు సురక్షితంగా కిందకు దిగారని పార్టీ వర్గాలు శుక్రవారం తెలిపాయి. పాక్ ఉగ్రవాద ఊతం, దుందుడుకు చర్యలను అంతర్జాతీయ సమాజానికి తెలియచేసేందుకు ఖరారు చేసిన ఎంపిల బృందాల పర్యటనలో భాగంగా కనిమొళి టీం తొలి దశలో బయలుదేరింది. అయితే రష్యా గగనతలం రాత్రి ఎక్కువగా భీకర దాడులతో దద్దరిల్లింది ఉక్రెయిన్‌తో ఘర్షణల నేపథ్యంలోనే ఈ డ్రోన్ల మెరుపుదాడులు చాలా సేపటివరకూ జరిగాయి. ఈ దశలోనే రష్యా గగనతలం పైకి వచ్చిన ఎంపిల విమానం తాకిడికి గురైంది. అయితే ఈ డ్రోన్లు పెద్దగా శక్తివంతం కాకపోవడంతో విమానానికి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. సురక్షితంగా మాస్కోలోని డోమోడెవోవా విమానాశ్రయానికి చేరిన ఎంపిల బృందానికి రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తరువాత వారిని సురక్షిత ప్రాంతంలోని ఓ తీసుకువెళ్లారు. ఈ బృందంలో ఎస్‌పి ఎంపి రాజీవ్ రాయ్,



ఎన్‌సి ఎంపి మియాన్ అల్తాఫ్ అహ్మద్, బిజెపి ఎంపి కెప్టెన్ బ్రిజేష్ చౌత, ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిత్తల్ , కొందరు రాయబారులు ఉన్నారు. పఃన రాత్రంతా గంటల తరబడి జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ల దాడితో రష్యా అధికారులు వెంటనే స్పందించారు. ఈ క్రమంలో పలు విమానాల రాకపోకలను నిలిపివేశారు. మొత్తం మీద 153 విమానాల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడింది. పరిస్థితి సమీక్షించుకుని తాము తాత్కాలిక విమాన యాన ఆంక్షలకు దిగినట్లు- అధికారులు తెలిపారు. పలు విమానాశ్రయాలను కొద్ది సేపు మూసివేశారు. మాస్కోకు రావల్సిన విమానాలను వేరే ప్రాంతాలకు తరలించారు. డ్రోన్ల దాడులు, విమానాల రాకపోకలపై ప్రభావం గురించి అధికార వర్గాలు పెద్దగా స్పందించారు. నిర్దిష్ట కారణాలను తెలియచేయలేదు. భారత పార్లమెంటేరియన్లతో కూడిన బృందం తొలి విడత పర్యటనలో అపశృతి అధికార వర్గాలలో కలవరానికి దారితీసింది. దాడులలో విమానానికి ఎటువంటి ముప్పు తలెత్తకపోవడం పట్ల అంతా ఊపిరి పీల్చుకున్నారు. టర్కీ దౌత్యంతో ఉక్రెయిన్, రష్యా మధ్య ఇటీవలే జరిగిన శాంతి చర్చలలో ఎటువంటి సత్ఫలితం లేదనే విషయం ఇప్పుడు మాస్కో చుట్టు-పక్కల ఉక్రెయిన్ సాగించిన డ్రోన్ల దాడులతో తేటతెల్లం అయింది. ప్రత్యేకించి మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలోని ఎలెట్స్ పట్టణం భారీ సంఖ్యలో డ్రోన్ల దాడికి గురైందని ఆర్టీవిఐ న్యూస్ పోర్టల్ తెలిపింది. కనిమొళి సారధ్య బృందం రష్యాలోని పలువురు ఉన్నతాధికారులతో, రాయబారులతో , మేధోవర్గంతో మాట్లాడుతుంది.

# అవును నేనే లేఖ రాసా

నాకొడుకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు- తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు-న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్



**వెలుతురు హనుమకొండ జిల్లా, ములకనూరు మే 23:**
బీజేపీ కి మీకు ఏం ఒప్పందం అని సొంత కూతురు కవితనే కేసీఆర్ ను అడుగుతున్నారు కాళేశ్వరం ప్రాజెక్టు లో బాంబులు పెట్టారని కేటీఆర్ అంటున్నారు కేటీఆర్ అడుగుతున్నట్టు కాళేశ్వరం లో బాంబులు పెట్టినట్టు అయితే కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని ముఖ్యమంత్రి గారిని సీబీఐ తో విచారణ చేయించాలని కోరుతున్న అధికారంలో ఉన్న వారు ప్రాజెక్ట్ లు నిర్మించడంలో విఫలం అయితే ఆ చెడ్డపేరు కాంగ్రెస్ పార్టీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు నిర్మిస్తుంది. ప్రాజెక్ట్ లు కూలగొట్టదు ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర కేటీఆర్ వ్యాఖ్యలను తీసుకొని విచారణకు ఆదేశాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్న.. కేటీఆర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి.

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణ కురావాలి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,మే 23( వెలుతురు):**
కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు– వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు– నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే

- లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?
- బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి



**హైదరాబాద్,మే 23( వెలుతురు):**
ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ– చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు– బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

# జూలై 23న ఢిల్లీలో బీఎంఎస్ 70వ స్వర్ణోత్సవ ముగింపు వేడుక

### అభినందనలు తెలిపిన తెలంగాణ డబ్ల్యూజేఐ



**ఢిల్లీ వెలుతురు మే 23:**
భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 70 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా యువ సమ్మేళనం, మహిళా సమ్మేళనం వంటి వివిధ కార్యక్రమాలు దాదాపు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరిగాయి. ఇప్పుడు ముగింపు వేడుకను జూలై 23న ఢిల్లీలోని టాల్కోటోరా స్టేడియంలో నిర్వహిస్తున్నారు. గురువారం ఢిల్లీలో జరిగిన ప్రచార బృందం సమావేశంలో జాతీయ సంస్థాగత కార్యదర్శి బి. సురేంద్రన్, న్యూఢిల్లీ ప్రాంతీయ సంస్థాగత కార్యదర్శి అనుపమ్ జీ, అదే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. దీపేంద్ర చహర్ మీడియా ప్రతినిధులు , సోషల్ మీడియా కార్యకర్తలతో కలిసి సమావేశమయ్యారు. ఢిల్లీ మహానగర్ ప్రాంతీయ సంస్థాగత కార్యదర్శి అనుపమ్ జీ సమావేశాన్ని ప్రారంభించి, సంవత్సరం పొడవునా జరుగుతున్న కార్యక్రమాల గురించి, రాబోయే



కార్యక్రమంపై వివరాలు తెలిపారు. తరువాత, జాతీయ సంస్థాగత కార్యదర్శి బి. సురేంద్రన్ జీ మాట్లాడుతూ, 1955లో భోపాల్‌లో ప్రారంభమైన భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించామని 70 ఏళ్ల ప్రయాణంలో నంబర్ వన్ ట్రేడ్ యూనియన్‌గా ఎదిగామని చెప్పారు. భారతీయ మజ్దూర్ సంఘ్ మానవ, సామాజిక మరియు జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పని చేస్తుందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 6200కి పైగా సంఘాలు మరియు 2 కోట్లకు పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రచార అధిపతి సర్వేష్ మిశ్రా, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, జాతీయ అధ్యక్షుడు (ప్రస్తుత) సంజయ్ ఉపాధ్యాయ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ సక్సేనా, సీనియర్ జర్నలిస్టు శివాజీ సర్కార్, నరేంద్ర ధవన్, సందీప్ శర్మ, ఇష్ మాలిక్, ఫోటో జర్నలిస్టు జగ్జీత్ సింగ్, సుధీర్ సలుజా, ద్వారకర్ కుందూ, సంజీవ్ చౌహాన్, ప్రమోద్ గోస్వామి, అమృత్ తదితరులు పాల్గొన్నారు. బీఎంఎస్ 70వ స్వర్ణోత్సవ ముగింపు వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ శాఖ గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ లు అభినందనలు తెలిపారు.

# ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

- అక్కడి ప్రభుత్వం,ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి
- నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):**
దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జై శంకర్ పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జై శంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు



నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలుసని వెల్లడించారు. అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుందన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని భారత్ తోసిపుచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ అంశంలో మూడో ప్రమేయాన్ని తాము అంగీకరించబోమని కూడా మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు.దపాకిస్థాన్‌తో ఉగ్రవాదం, పివోకెలపైనే తమ చర్చలు ఉంటాయని అన్నారు.

## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

### జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

**హైదరాబాద్,మే 23( వెలుతురు):**
జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు– చేయనున్నట్టు– హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.



## యధావిధిగా డిఎస్సీ, టెట్ పరీక్షలు

- షెడ్యూల్ వాయిదాను తిరస్కరించిన సుప్రీం



**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ, టెట్‌కు లైన్ క్లియర్ అయింది. ఇప్పటికే విడుదలైన డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ ఆరుగురు అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థులు లేవనెత్తిన అంశాల్లో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం పిటిషన్‌ను కొట్టివేసింది. ఏవైనా సమస్యలు ఉంటే హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం సూచించింది. టెట్, డీఎస్సీ షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ ఏప్రిల్ 20న నోటిఫికేషన్ జారీ చేసింది. జూన్ 6 నుంచి జులై 6 వరకు సీబీటీ– విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

## ఐదేళ్ల జగన్ హయాంలో ఎన్నడూ లేని విధ్వంసం

పాటిల్‌తో చర్చించాం. 2027 మార్చి నాటికి పోలవరం పూర్తికి ప్రయత్నాలు చేస్తున్నాం. డయాఫ్రమ్ వాల్‌ను వైసీపీ ప్రభుత్వం నీళ్లలో కలిపేసింది. నాణ్యతలో రాజీపడకుండా పోలవరం నిర్మిస్తాం. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండదు. బనకచర్ల ప్రాజెక్ట్‌కు రూ. 80 వేల కోట్లు ఖర్చు అవుతుంది. బనకచర్ల ప్రాజెక్ట్ ఏపీకి గేమ్ ఛేంజర్ అవుతుంది. సముద్రంలోకి వెళ్లే నీళ్లనే బనకచర్లకు మళ్లిస్తాం' అని అన్నారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 గురించి నీతి ఆయోగ్‌లో ప్రస్తావిస్తామన్నారు. ఏపీలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరామన్నారు. సంపద సృష్టించాలంటే కొత్త విధానాలు తీసుకురావాలన్నారు. ఆర్థిక సాయం మాత్రమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కూడా కావాలని అడిగినట్లు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి 10ఏళ్లు పూర్తయినందున అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో పెట్టి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అందుకు అనుగుణంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. గత ప్రభుత్వం రూ.1.20లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది. ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి. దిల్లీకి వచ్చిన ప్రతిసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా. సూర్యఘర్ కింద 35లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 10వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం. సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి. రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీని కోరాం. అందుకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను. జగ్గయ్యపేట–డోలకొండ క్లస్టర్‌లో 6వేల ఎకరాలు అందుబాటులో ఉంది. ఈ క్లస్టర్‌లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం. లేపాక్షి–మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు– చేయాలని కోరాం. విశాఖ– అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పర్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు– చేయాలని కోరాం. కర్నూలు– ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం. తిరుపతి ఐఐటీ–లో డీఆర్‌డీవో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పెట్టాలని కోరాం. మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరితే పరిశీలిస్తామని చెప్పారు. కుసుమ్ కింద 2వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతిచ్చింది. ఏపీ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోంది. గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుందని బాబు అన్నారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లు– ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం. కేంద్రం అనుమతి ఇవ్వగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను కోరాం' అని చంద్రబాబు తెలిపారు.

# సంపాదకీయం..

## చిన్న గల్లీలు... పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది.ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది.ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేక పోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి.విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# బంగ్లాదేశ్‌లో మరోమారు అనిశ్చితి

- సైన్యాధ్యక్షుడు వకారుజ్జమాన్‌తో విభేదలు తీవ్రం
- రాజీనామాకు సిద్ధపడ్డ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్



**ఢాకా,మే 23( వెలుతురు):**
బంగ్లాదేశ్మరోమారు సంక్షోభం అంచుకు చేరింది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇంకెంతో కాలం మనజాలదని పరిస్థితులు రుజువు చేస్తున్నారు. దీనికితోడు సైన్యంతో పొసగక బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మమద్ యూనస్ తన పదవికి రాజీనామా చేస్తారనే చర్చ సాగుతోంది. దేశంలో తాజాగా రాజకీయ అస్థిర పరిస్థితులు నెలకున్నాయి. అలాంటి వేళ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం రావడంతో విఫలమవ్వడం వల్లే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని స్థానిక మీడియా తన కథనంలో వెల్లడించింది. ఈ అంశంపై నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు నిద్ ఇస్లాం స్పందించారు. గురువారం ఉదయం నుంచి మహ్మమద్ యూనస్ రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి మాట్లాడినట్లు చెప్పారు. రాజీనామా అంశంపై ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగేలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా యూనస్ ప్రభుత్వం పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఏకీకృత మిలటరీ దళాలు అంశం ఒకటి అని వివరించారు. గతేడాది దేశంలో విద్యార్థుల తిరుగుబాటులో ఇవి కీలక భూమిక పోషించాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే దేశ భద్రత దృష్ట్యా కొనసాగాలని తాను కోరానని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. కానీ ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల కారణంగా ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది ఆగస్టులో విద్యార్థి నిరసనల కారణంగా ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన చర్చల్లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపడతామని.. అలాగే త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీ ఇవ్వడం ద్వారా మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. దీంతో యూనస్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మద్దతు సైతం తెలిపారు. కానీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యూనస్.. గతంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టడంతో వీరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇస్లామిస్ట్ నాయకులతోపాటు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటు దారులను జైలు నుంచి విడుదల చేయడంలో యూనస్ కీలకంగా వ్యవహరించారు. ఈ అంశం ఆర్మీ చీఫ్‌ను తీవ్ర కలవరపాటుకు గురి చేసిందని తెలుస్తోంది. దీంతో యూనస్‌తో ఆయన అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. గతేడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు సైతం మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమైనాయి. ఆ క్రమంలో అధికార పార్టీ వర్గాలకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు పలువురు పోలీసులు సైతం మరణించారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ కొద్ది రోజులకే మళ్లీ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా డిమాండ్ చేస్తూ.. ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి ఉద్రిక్తంగా మారడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు. నాటి నుంచి ఆమె భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.

# మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

- ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు
- సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు



**ఇస్లామాబాద్ ,మే 23( వెలుతురు):**
భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్ఘాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్.. ఈ ఘటన వెనుక ఉందనేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదించింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతేకాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో ముంబై ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా హాఫీజ్ వ్యవహరించడమే కాకుండా.. భారత్, అమెరికాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంలో సిద్ధహస్తుడన్న సంగతి అందరికీ తెలిసిందే.

# అలా మారిపోతున్నారేంట్రా...

**విశాఖపట్టణం, మే 23, ( వెలుతురు)**
ఏపీలో వైసీపీకి వరుసగా అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత ఫ్యాన్ పార్టీకి అన్నీ కష్టాలే ఎదురవుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది. ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి ఇప్పటికే చాలా మంది సీనియర్లు గుడ్ బై చెప్పారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు..ఇలా వరుసపెట్టి నేతలు కూటమి పార్టీల్లోకి క్యూ కట్టారు. మరికొంతమంది కూడా పార్టీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారట.ఇలా పార్టీ నుంచి నేతలంతా జారుకుంటుంటే అటు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను సైతం కూటమి దక్కించుకుంటుంది. ఇప్పటికే మెజార్టీ కార్పొరేషన్లను దక్కించుకున్న కూటమి.. తాజాగా మున్సిపాలిటీలను కూడా తన ఖాతాలో వేసుకుంటూ వైసీపీకి వరుస షాకులిస్తోంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఆపార్టీకి అన్నీ ఎదురుదెబ్బలే తగుతున్నాయి. మున్సిపాలిటీలు చేజారకుండా వైసీపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా..సైకిల్ దెబ్బకు ఆపార్టీ మున్సిపాలిటీలన్నీ కూటమి వశం అవుతున్నాయి.ఇప్పటికే మెజార్టీ మున్సిపాలిటీలను తన ఖాతాలో వేసుకున్న కూటమి..తాజాగా కదిరి మున్సిపాలిటీని కూడా టీడీపీ కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా దిల్షా దున్నీషా ఎన్నికకాగా..వైస్ చైర్మన్లుగా సుధారాణి, రాజశేఖర్ ఆచారి సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే ఈ ఎన్నికను వైసీపీ బహిష్కరించింది. కదిరి మున్సిపాలిటీలో మొత్తం 36 మంది కౌన్సిలర్లు ఉండగా..వైసీపీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. దీంతో 25 మంది మద్దతులో దిల్ షాదున్నీసా చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. గాండ్లపేట ఎంపీపీగా గజ్జెల సోముశేఖర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం ఏడుగురు ఎంపీటీసీల్లో నలుగురు టీడీపీ సభ్యులు హాజరుకాగా%ౌ%ముగ్గురు వైసీపీ సభ్యులు రాలేదు.ఇదిలా ఉంటే మరోవైపు విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ ఛైర్మన్‌గా టీడీపీకి చెందిన శరత్‌బాబు ఎన్నికయ్యారు. గత నెల 29న ఛైర్మన్ మురళీకృష్ణారావుపై అవిశ్వాసం ప్రవేశపెట్టగా..అవిశ్వాస ఓటింగ్‌లో టీడీపీ గెలిచింది. దీంతో మురళీకృష్ణారావు ఛైర్మన్ పదవి కోల్పోయారు. మొత్తం 20 మంది సభ్యుల మద్దతుతో బొబ్బిలి మున్సిపాలిటీ కూటమి ఖాతాలోకి చేరింది.ఇక తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక వాయిదాపడింది..కోరం లేకపోవడంతో వచ్చే మంగళవారానికి ఎన్నికను వాయిదా వేశారు. మొత్తం 20 మందికి గాను ఏడుగురు మాత్రమే హాజరుకావడంతో వాయిదా వేస్తూ ఎన్నికల అధికారి నిర్ణయం తీసుకున్నారు. అలాగే శ్రీసత్యసాయిజిల్లా రామగిరి ఎంపీపీ ఎన్నిక మూడోసారి వాయిదా పడింది. వైసీపీ ఎంపీటీసీ సభ్యులు సమావేశానికి గైర్హాజరుకావడంతో ఎన్నిక వాయిదా పడింది. గతంలో కోరంలేక ఎంపీపీ ఎన్నిక రెండుసార్లు వాయిదా పడింది.ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆపార్టీ మున్సిపల్ పీఠాలను దాదాపుగా దక్కించుకుంది. అయితే వీటిని ఫ్యాన్ పార్టీ నుంచి లాగేసుకునేందుకు కూటమి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. తొలుత ఈ ప్రయత్నాలన్నీ విఫలమైనా%ౌ%ప్రస్తుతం వైసీపీ మున్సిపాలిటీలన్నీ కూటమి ఖాతాలో వచ్చి పడుతున్నాయి. ఆయా కార్పొరేషన్లలో సైతం విపక్ష పార్టీ పని అయిపోయిందన్న టాక్ ఏపీ రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.ఫ్యాన్ పార్టీ పాగా వేసిన కీలక స్థానాలన్నింటిని కూటమి కూకటివేళ్లతో సహా పెకిలిస్తోంది. వైసీపీ కంచుకోటలను ఆ మూడు పార్టీలు బద్దలు కొడుతుండడంతో ఏపీలో ఇప్పటికే మెజార్టీ మేయర్ పీఠాలన్నీ కూటమి ఖాతాలోకి వెళ్లాయి. రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమకు ఎలాంటి అధికారాలు లేకుండా చేశారని ఆ పార్టీ కార్పొరేటర్లు అంటున్నారట. ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్లు, కార్పొరేషన్లలో మేయర్లు వైసీపీకి అనుకూలంగా పనిచేశారే తప్ప ప్రజాప్రతినిధులుగా పనిచేయలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వైసీపీ అధికారం కోల్పోవడంతో వైసీపీ మేయర్లంతా ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోయారట. అప్పటికే అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లను కూటమి పార్టీలు ఆహ్వానించాయి. దీంతో ఎవరి అవసరం కోసం వారు ఆయా పార్టీల్లో చేరిపోయారు. మెజార్టీ పెరిగిన కూటమి పార్టీలు ఆయా కార్పొరేషన్లలో మేయర్లపై అవిశ్వాసం పెట్టించారు.వైసీపీ ఓడిపోవడంతో ప్రధాన మున్సిపల్ కార్పొరేషన్లన్నీ కూటమి పార్టీల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మొత్తానికి సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడంతో ఏ జిల్లాలోనూ కనీస మెజార్టీ లేకపోవడంతో కూటమికి అన్ని విధాలుగా పైచేయి లభించినట్లు అయిందన్న టాక్ విన్పిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే రహదారులు, మంచినీటి సమస్య, డ్రైనేజి ఇతర మౌలిక సదుపాయాలు వంటి సమస్యలన్నింటినీ పరిష్కరించే ప్రయత్నం చేయడంతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని టాక్.

# నేనూ ఈడి బాధితుడినే

- శివసేన ఎంపి సంజయ్ రౌత్



**ముంబయి,మే 23( వెలుతురు):**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి బాధితుల్లో తానూ ఉన్నానని శివసేన ఎంపి సంజయ్ రౌత్ అన్నారు. బిజెపి మరియు ప్రధాని మోడీల ఆయుధమని రౌత్ వ్యాఖ్యానించారు. తన నివాసంపై కూడా ఈడి దాడులు నిర్వహించిందని, తాను ఈడి బాధితుడినని అన్నారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్ఎంఎసి)పై మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడి దర్యాప్తును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కేంద్ర ఏజన్సీ అన్ని పరిధులను దాటుతోందని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై శుక్రవారం సంజరురౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం పేర్కొన్నట్లు ఈడి అన్ని హద్దులను దాటుతోంది. నేను కూడా ఈడి బాధితుడినే. నాలాంటి వారు చాలామంది ఉన్నారు. ఈడి అనేది బిజెపి, ప్రధాని, అమిత్‌షాల ఆయుధం. ఈడి ఉన్నంత కాలం మోడీ-షాల ద్వయం, బిజెపి ఉంటాయి' అని అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్‌ని రాహుల్ గాంధీ ప్రశ్నించడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలో తప్పు లేదని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. రాహుల్ మాత్రమే కాదు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు.

## సిరిపురంలో ప్రజా వాటర్ ప్లాంటును మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకురావాలి సిపిఎం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23**

సిరిపురం గ్రామ పంచాయంతి పరిధి ఎడో వార్డులో ఉన్న మంచినీటి ప్లాంటును మారామత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురు అంజయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ యాకుబ్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ, గ్రామ ప్రజల ప్రయోజనార్థం ఎహ్.పి.సి.ఎల్ కంపెనీ వారి సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంటూ గత రెండు సంవత్సరాలుగా చెడిపోయి నిరూపయోగంగా,మారడంతో ఏడవ వార్డు,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది.వృద్ధులు, వికలాంగులు దూరం వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి లేక ఉప్పు నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వెంటనే పంచాయతీ రాజ్ నుండి నిధులు విడుదల చేసి ప్లాంటును మారామత్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి,నాయకులుదోమలపల్లి నర్సింహా,మోటే స్వామీ, షరీఫ్, మిర్యాల నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23

రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను రామన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సందర్భంలో కేక్ కట్ చేసి అందరు కార్యకర్తలు మిఠాయి పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. అదే విధంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీరిగిరెడ్డి మల్లారెడ్డి,మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్, జీనుకాల ప్రభాకర్ వనం చంద్రశేఖర్ దొమ్మాటి లింగారెడ్డి వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు యాదవ్ గంపల రామచంద్రారెడ్డి, అయ్యారపు నర్సిరెడ్డి, గురిజాల అంజిరెడ్డి, ఎండి రేహాన్, అక్రమ్, సాగర్లో సైదులు యాదవ్, నాసర్, కుమార్ కోట, సుధాకర్, కేశవదాసు వెంకటేశం, జిఎస్ యాదవ్, కొత్త పెళ్లి అబ్రహం కుమార్, ఎండి రిజ్వాన్, లెంకల ప్రవీణ్, మేడి సాయిలు, గురుకు శివ, వెంకటేశం, పెద్దగోని వెంకటేశం, అమర్ దాసిరెడ్డి, వెంకటరమణారెడ్డి, కొమ్ము శేఖర్, గుజ్జుల ప్రసాద్, మెట్టు శంకరయ్య, గోసుల ప్రసాద్, లవణం సాయి, రాజు పాల్గొనడం జరిగింది.

## శోభనాద్రిపురం గ్రామంలో కరెంట్ షాక్ తో ఐదు గెదేలు మృతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23**

ఆ చనిపోయిన గెదేలు ఒక్కక్క గెదే సుమారు ఒక లక్షా నుండి లక్ష యాభై వేల రూపాయలు విలువ చేసే గెదేలు,ఆ మృతి చెందిన గెదేల పాడి రైతులు బోరునా ఏడుస్తు బాధపడుతున్న పరిస్థితి, జక్కలి అయిలయ్య, మూడు గెదేలు,జక్కలి పద్మ, ఒక్క గెదే, పోలేపల్లి సత్తయ్య ఒక్క గెదే, కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గోదాస్ పృథ్వీరాజ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 23**

హైదరాబాదులో రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా మంత్రి ని కలిసి వారికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గోదాసు పృథ్వీరాజ్.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేస్తున్న మందుల బీరప్ప

**మునుగోడు, మే 23 (వెలుతురు):**



మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన రొమ్ముల శిరీష అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చికిత్స నిమిత్తం 1,50,000 చెక్కు మంజూరు అయింది. ఈ మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మందుల బీరప్ప చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.దీంతో బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అద్దంకి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పట్టణంలో నిర్వహించిన తిరంగా ర్యాలి







**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మే 23 :**

పాకిస్తాన్ లో ఉగ్రవాదుల స్థావరాలను అంతమొందించేందుకు నిర్వహించిన ఆపరేషన్ సింధూరు విజయంతో భారత్ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలో భారత సాయుధ దళాల గౌరవ సూచికంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి హాజరై మాట్లాడుతు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ త్రివిధ దళాలకు స్వేచ్ఛనిచ్చి ఆపరేషన్ సింధూరం విజయం సాధించి పెట్టడం గొప్ప విషయం అని తెలిపారు చౌటుప్పల్ పట్టణ జాతీయ రహదారిపై బస్టాండు నుండి వలిగొండ రోడ్డు చౌరస్తా వరకు, మళ్లీ బస్టాండ్ వద్దకు ప్రజలందరూ త్రివర్ణ పతాకం పెద్ద జెండా తో మరియు జాతీయ జెండాలు చేత పట్టుకొని, త్రివిద దళాలకు వందనం చెబుతూ, జాతీయ జెండాలతో కలిసి భారతీయ అమర జవాన్లకు జోహార్లు చెబుతూ, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో, ప్రజలందరూ ఐక్యంగా తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, గుజ్జుల సురేందర్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకాని మల్లేష్ యాదవ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఆలే చిరంజీవి, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, ఉబ్బు బుచ్చయ్య, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉష్కాగుల నాగరాజు, గట్టు మొగలయ్య, పబ్బతి శేఖర్ గౌడ్, బుడ్డ సురేష్, తడక సురేఖ, గోశిక నీరజ తదితరులు పాల్గొన్నారు .



# రక్షకుడే భక్షకుడైతే ఏలా... ?

### భూ కబ్జాదారుల వైపే మేడిపల్లి రెవెన్యూ అర్ఐ
### ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా చర్యలు...
### కబ్జా ఏలా చేయాలో ముందే సూచనలు....



**ప్రభుత్వ భూములను కబ్జాదారుల చేర నుండి కాపాడి భవిష్యత్తు తారలకు ప్రభుత్వ భూమి ఉపయోగించేలా చర్యలు తీసుకోవడమే రెవెన్యూ సిబ్బంది విధి.మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలో బోడుప్పల్ కార్పొరేషన్ రెవెన్యూ లో మాత్రం రెవెన్యూ అర్ఐ తీరు సర్కారు నిబంధనలకు విరుద్ధంగా ఉంది.ప్రభుత్వ భూములు ఏలా కబ్జా చేయాలో కబ్జా దారులకు ముందే సూచనలు ఇస్తూ సర్కారు భూమి కబ్జాకు సహకరించడం చూస్తుంటే "రక్షకుడే భక్షకుడై"నట్లుగా బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజలు గుసగుసలాడుతున్నారు.**

**మేడిపల్లి వెలుతురు మే23:** కబ్జాదారులకు వత్తాసు పలికేలా ఉంది అర్ఐ తీరు....బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబరు 63/26 నుండి 63/38 వరకు భూమి ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉంది. ఈ భూమిపై కన్నేసిన కబ్జా దారులు తప్పుడు ధృవీకరణ పత్రాలు, ఫోర్జరీ పట్టాలతో పేద ప్రజలను బూరిడి కొట్టించి ప్లాట్లు వారికి అంటకట్టి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా నిర్మాణం చేయాలంటే రెవెన్యూ అధికారులను,స్థానిక రాజకీయ నాయకులను (అధికార, ప్రతిపక్షలకు చెందిన వారికి) కలవాలని దానికి కొంత అమ్యామ్యలు అప్పచెప్పాలని దానికింత ప్యాకేజీ ఉంటుందని అది కూడా తమకే అప్పగించాలని చెప్పి వారి నుండి లక్షల్లో వసూళ్లు చేస్తుంటారు. ఇక అక్కడి నుండి రెవెన్యూ అధికారి డైరెక్షన్ లో కబ్జా దారులు పని ప్రారంభిస్తారు.




ముందుగా బిస్మెంట్ అటు తర్వాత వరుస సెలవులు చూసుకుని ఇంటి నిర్మాణం కేవలం రెండు రోజుల్లోనే పూర్తి చేసి గృహప్రవేశం కూడా చేసేస్తారు. ఇదేందని ఎవరైనా ఫిర్యాదు చేస్తే అవునా చూస్తాం చేస్తాం అంటూ కాలం వెళ్ళదిస్తారు. ఇంకా వత్తిడిలు వస్తే అవి పాత నిర్మాణాలు లేదా దానికి ఒరిజినల్ పట్టా ఉంది,కోర్టు ఆర్డర్ ఉంది అంటూ సమాధానాలు ఈ రెవెన్యూ అధికారుల నుండే వస్తుంది.... ఇంకా బాగా వత్తిడి పెరిగితే వార్తా రాసిన విలేఖరులకు బెదిరింపులు,కబ్జాదారులకు అనుకూలంగా ఉండే రాజకీయ నాయకులతో దమ్కిలు ఇయ్యాడం పరిపాటిగా మారింది.

## విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

- సమర్ధవంతంగా పనిచేసే కార్యదర్శులే కావాలి.
- బాధ్యతతో పని చేయకపోతే వెళ్లి పోవాల్సిందే.
- గ్రామాభివృద్ధికి కార్యదర్శి అత్యంత కీలకం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



**మునుగోడు,మే 23 (వెలుతురు):** విధినిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి, పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై జిల్లా పంచాయతీ అధికారి,మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి,స్థానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమర్ధవంతంగా ఎవరు పనిచేస్తున్నారని ఆరా తీశారు. సమర్థవంతంగా పనిచేసే వాళ్ళే ఇక్కడ ఉండాలని, గ్రామాభివృద్ధి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఇక్కడ ఉండొద్దని కరాకండిగా చెప్పారు. గ్రామాలలో వాతావరణం బాగుండాలన్న, గ్రామాలు అద్దంలా మెరవాలన్న, మురుగు కాలువలు పరిశుభ్రంగా ఉండాలన్న కార్యదర్శులు సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య,ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీఓ స్వరూప,స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు



**మునుగోడు మే 23 (వెలుతురు):**

మండల కేంద్రానికి చెందిన పందుల నరసింహ ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 10వేల రూపాయలు మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈద శరత్ బాబు,ఎడవెల్లి సురేష్,ఐతగోని విజయ్, గజ్జల బాలరాజు, మందుల లక్ష్మయ్య, జనగాం నరసింహ,గుర్రాల సురేష్,సునీల్, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు నరసింహ కుటుంబానికి ఆర్థిక సహాయం

- నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు

**మునుగోడు,మే 23 (వెలుతురు):**

మండల కేంద్రానికి చెందిన యువకుడు పందుల నరసింహ ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరెళ్ళ సైదులు వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో 5000 రూపాయల ఆర్థిక సహాయం



అందజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు,పందుల పాండు,గిరి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్...

- కరీంనగర్లో హిందువుల బలం స్పష్టంగా కనిపించింది..
- ఏక్తాయాత్రను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు ..
- మీడియా సమావేశంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు



**కరీంనగర్ వెలుతురు మే 23:**
కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని, కరీంనగర్ లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారన్నారు.భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో... అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్ర ను విజయవంతం చేశారని తెలిపారు .హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెళ్లేలా కొండంత అండను చేకూర్చిందన్నారు. స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.కరీంనగర్ అంటేనే కాషాయం అనే విధంగా నగర వీధులన్నీ కాషాయ జెండాలతో రెపరెపలాడుతూ అందరికి ఆనందం కలిగించాయన్నారు.. చిన్నారులు సైతం ఏక్తా యాత్ర ర్యాలీలో ఎంతో ఉత్సహంగా పాల్గొని... నడిరేయి జాము వరకు సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారనీ తెలిపారు.గత కొద్ది రోజులుగా మంత్రి బండి సంజయ్ గారి ఆదేశాల మేరకు హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క సోదరుడికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.నిన్నటి ర్యాలీని చూసిన తర్వత కొంత మంది నిద్రలేని రాత్రిని గడిపారనీ, కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక, అసూయతో కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పీచ్ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.హిందువులు కలిసి ఐక్యంగా ఉండి... దేశం కోసం, ధర్మం కోసం ఏం చేయాలనే విషయాలను బండి సంజయ్ చాలా గొప్పగా వివరించారని, ముఖ్యంగాసనాత ధర్మం, దేశ గొప్పదనం, హిందుత్వ గొప్పదనం లాంటి ఎన్నో విషయాలను కరీంనగర్ ప్రజలకు తెలియజేశారన్నారు. భారత్ పాక్ యుద్దాన్ని ఖర్గే, రాహుల్, రేవంత్ లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్న మనస్తత్వం తో ఆలోచించడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటి కైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన దేశాన్ని చిన్నగా చూస్తూ... ప్రత్యర్థ దేశాలను గొప్పగా చూసే మనస్తత్వం ను మార్చుకోవాలన్నారు. శత్రు దేశం స్థవరాలను కుప్ప కూల్చి... యుద్ధంలో విజయకేతనం ఎగరవేసిన చరిత్ర మన భారత సైన్యం దనీ , ఇంత గొప్ప సైని శక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కువ అంచనా వేయడం అనేది చాలా దుర్మార్గ చర్య అని మండిపడ్డారు.ఇలాంటి దిగజారుడు తనాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలన్నారు. కల్వకుంట్ల కవిత వాళ్ల తండ్రికి లెటర్ రాస్తే... కరీంనగర్ లో ఒక మంత్రి బీజేపి బీఆర్ఎస్ పై వ్యాక్యలు చేస్తున్న మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ లో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీ కి ఏమైనా సంబంధం ఉందా..బీఆర్ఎస్ నాయకులు ఆ లేక పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు. గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లదే న్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని... పోటి చేసే పరిస్థితి ఉంది తప్పా... బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. మంత్రి తెలిసి తెలియక మాట్లాడుతున్నారా.... గత విషయాలను మరిచి మాట్లాడుతున్నారా ఆయనే సమాదానం చెప్పాలన్నారు.. లోపాయికార ఒప్పదం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు పలికిన చరిత్ర వాళ్లకే ఉందన్నారు.రాబోయే రోజుల్లో బీజేపి పార్టీ ఆధిపత్యాన్ని ఎవ్వరూ కూడ అడ్డుకునే పరిస్థితి లేదని , బీఆర్ఎస్ పార్టీ కి పత్యామ్నాయంగా ప్రజలు బీజేపి పార్టీ వైపు చూస్తున్నారనే కవిత చెప్పిన మాట సజీవ సాక్ష్యమ న్నారు.మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ కార్పోరేట్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# టెర్రరిస్ట్ యూనివర్సిటీలను ధ్వంసం చేసిన ఇండియన్ ఆర్మీకి హ్యాట్సాఫ్ సెల్యూట్

## జమ్మికుంట తిరంగా యాత్రలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి...




**జమ్మికుంట వెలుతురు మే 23:**
ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సాయంత్రం పట్టణంలో భారీ తిరంగా ర్యాలీ చేపట్టింది. ఇట్టి కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తిరంగా ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గం లో ఉగ్రవాదులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని , ఉగ్ర మూకుల దాడిని యావత్ దేశం ముక్తకంఠంతో ఖండించిందని తెలిపారు. ఉగ్రవాదుల చర్యలతో భారతీయుల రక్తం మరిగిపోయిందన్నారు. టెర్రరిస్టులకు పాకిస్తాన్ దేశం అడ్డగా మారిందని , అనేక ఉగ్ర సంస్థలు ఇక్కడి పాకిస్తాన్ కేంద్రంగానే (టెర్రరిస్ట్ యూనివర్సిటీ) తమ సంస్థ కార్యకారపాలను కొనసాగిస్తున్నాయన్నారు. అందుకే ఉగ్రముకల సంస్థల (యూనివర్సిటీ) లను , ఉగ్రవాదుల ఏరివైతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టిందని , అందులో భాగంగా దేశ త్రివిధ దళాలకు , సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిందన్నారు. ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ తమ సత్తా చాటి , దేశశక్తిని ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. టెర్రరిస్ట్ స్థావరాలను పూర్తిస్థాయిలో భారత సైన్యం మట్టు పెట్టిందని , వందమంది ఉగ్రవాదులను , ఉగ్ర ముఖ్య నేతలను ఇండియన్ ఆర్మీ హత మార్చిందని పేర్కొన్నారు . దీంతో దాయాది దేశం, ఉగ్రముకలు తోక ముడిచాయని, మూడు రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చాయన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశ విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైందన్నారు.ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, . 26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.చివరికి పాకిస్థాన్ అమెరికా ద్వారా శరణు వేడేలా భారత ప్రధానమంత్రి తో బ్రతిమిలాడుకునే స్థాయికి దిగజారిందన్నారు.భారత సైనికులు స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసుకున్న క్షిపణి వ్యవస్థ, ఆయుధాలతో పాకిస్థాన్ కు నిద్రలేని కాలరాత్రులుగడిపేలాచేశారని,రానున్న కాలంలో పాకిస్థాన్ ఎటువంటి కవ్వింపు చర్యలకు, దురాగతాలకు పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత ప్రధాని ధీటుగా బదులిచ్చారన్నారు.ఆపరేషన్ సింధూర్ సందర్భంగా పోరాడి అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తున్నా మన్నారు. జిల్లా వ్యాప్తంగా మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియజేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# అచ్చంపేట పట్టణంలో త్రివర్ణరంగుల్లో మెరిసిన తిరంగా ర్యాలీ

## భారత్ జవాన్లకు మద్దతుగా భారీగా తరలి వచ్చిన జనం

**వెలుతురు న్యూస్, అచ్చంపేట:**
ఆపరేషన్ సిందూరు విజయం నే పద్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచ కోత కోసిన భారత సైన్యానికి త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా అభినందనలు తెలపడానికి మన భారత వీర జవానులకు మద్దతుగా తిరంగా జెండా ను పట్టుకొని భారత్ మాతాకు జయం జయం అని వందేమాతర నినాదం చేస్తూ తిరంగా ర్యాలీలో భారీగా జనం



పదవి విరమణ పొందిన భారత జవాన్లను సన్మానిస్తున్న మాజీ మంత్రి పోతుగంటి రాములు




పాల్గొనడం జరిగింది. మన దేశానికి అంకితమైన భారత సైనికుల వీరత్వాన్ని స్మరించుకుంటూ ఆ పరేషన్ సిందూర్ విజయానికి మద్దతుగా అచ్చంపేట పట్టణంలో జరిగిన 'తిరంగా యాత్ర' ,దేశభక్తి భావాలతో అచ్చంపేట పట్టణం త్రివర్ణ రంగులో మెరిసిపోయింది ఈ సందర్భంగా రిటేడ్ ఆర్మీ జవాన్లకు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, టీచర్లు, మహిళా సంఘాలు హమాలీ సంఘాలు కోలాట బృందం న్యాయవాదులు, వైద్యులు, ఇంజినీర్లు, ఇతర ప్రొఫెషనల్స్, వేలాది ప్రజలు ఉత్సాహంతో, దేశభక్తితో ఈ యాత్రను విజయవంతం చేశారు. "జై హింద్", "వందే మాతరం" అంటూ నినాదాలతో మారుమోగిన ఈ యాత్ర, ప్రతి ఒక్కరి హృదయాన్ని దేశభక్తి తో నింపింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు మాజీ ఎంపీ పోతుగంటి రాములు భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్ రైల్వే బోర్డు నెంబర్ ధర్మనాయక్ పార్లమెంటు కన్వీనర్ రాగి రామకృష్ణారెడ్డి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మండికారి బాలాజీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముక్తాల రేనయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ రావు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్మూరి జానకమ్మ జిల్లా కార్యదర్శి శీను నాయక్ సైదులు యాదవ్ సీతారామపురం పెద్దయ్య యాదవ్ చందులాల్ చౌహాన్ మైనార్టీ అధ్యక్షులు సిద్దిక్ పాషా పత్య నాయక్ ఆంజనేయులు మండలాల అధ్యక్షులు గండు శ్రీనివాస్ గౌడ్ ఆనంద్ రెడ్డి కృష్ణ బొడ్డుపల్లి శ్రీనివాస్ నీలం రవి నవీన్ బాలస్వామి జ్యోతి మహేష్ యాదవ్ రంగనేని రవి శివచంద్ర రాము యాదవ్ అనిల్ అఖిల్ రెడ్డి కార్తీక్ రెడ్డి శంకర్ గౌడ్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాల అమ్రాబాద్ లో 2.30 కోట్లు విలువైన వసతి గృహాలకు, గ్రంథాలయం, అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్:**
నాగర్కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఆవరణంలో పీఎం జన్మాన్ పథకం లో భాగంగా రూ. 2 కోట్ల 30లక్షల విలువైన వసతి గృహ సముదాయానికి శంకుస్థాపన కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతిసారి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల నిబద్ధత అవసరం ఎంతైనా ఉందని ఈ వసతి గృహాలు విద్యార్థులకు నివాస సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థతలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని ఆయన అన్నారు.దఅదనంగా రూ.45 లక్షల విలువైన అదనపు తరగతి గదుల నిర్మాణానికి, అలాగే19 వ పథకం కింద గ్రంథాలయ నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులుబాలకిషన్ కు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్త యాత్ర" ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ, బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు...

- బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ...



**కరీంనగర్ వెలుతురు మే 23:**
హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన " హిందూ ఏక్తాయాత్ర " ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్లో 12 సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ఎంతో వైభవంగా జరిగిందని , వర్షాన్ని లెక్కచేయకుండా అశేష సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువుల రాకతో ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు.,రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా ఈ యాత్రలో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. యాత్ర విజయవంతం కోసం కృషిచేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరికీ యాత్రకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- పేరుకే సామాజిక న్యాయం ఆచరణలో మాత్రం శూన్యం
- జాజుల లింగంగౌడ్ ధ్వజం



**హైదరాబాద్ వెలుతురు మే 23:**
శుక్రవారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హుగ్గిలిలో బసవేశ్వరుని విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సీఎం మాట్లాడుతూ బసవేశ్వరుని స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి సామాజిక న్యాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనడం చాలా విడ్డూరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాటలు వింటుంటే నవ్వొస్తుందని అన్నారు.కులగణన చేశారే గాని సామాజిక న్యాయం ఎక్కడ పాటించారో చెప్పాలన్నారు. ఏ ఏ సామాజిక వర్గాల వారికి ఏ ఏ పదవులు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు బీసీల పట్ల ముఖ్యమంత్రి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని,పేరుకే సామాజిక న్యాయం గాని ఆచరణలో మాత్రం శూన్యమని ఆయన అన్నారు.

## జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

- వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ



**వనపర్తి వెలుతురు మే 23:**
వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని,ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు అరవిందా చారి, వెంకటయ్య,నాగన్న, బాలకృష్ణ,నర్సింహా,రాములు, సురేష్ ,ఆశన్న, బ్రహ్మయ్య, నీరెంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నంబల ఎన్కౌంటర్ నుసుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి

**మునుగోడు వెలుతురు మే 23:**
మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు ఆదివాసులను బూటకు ఎన్కౌంటర్ నుసుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితోఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని భారత న్యాయవాదుల సంఘం ఐ ఏ ఎల్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలోఅన్నారు. సుప్రీంకోర్టు జడ్జి అన్న మాదిరిగానే తమ బిడ్డలను తామే చంపుకుంటున్నట్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆయన అన్నారు నారాయణపూర్ ,కర్రెగుటల్లో పాటు ఒరిస్సా , చతిస్గడ్ ఇతర రాష్ట్రాలలో నుంచి మావోయిస్టు పార్టీ నాయకులను పట్టుకొచ్చి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ కేంద్రబలగాలు భారత రాజ్యాంగంలోని జీవించే హక్కులను కాల రాస్తున్నారని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన రూ.60000 చెక్కును బొల్లోజు జెన్నయ్యకు అందజేసిన మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్



**గట్టుప్పల వెలుతురు మే 23:**
నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం నామాపురం గ్రామానికి చెందిన బొల్లోజు జెన్నయ్య తండ్రి నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యము చేయించుకున్నారు. గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి సహాయనిధి నుండి బుల్లోజు జెన్నయ్య కు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 60000 రూపాయలా చెక్కును శుక్రవారం రోజున నామాపురం మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నామాపురం గ్రామ మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్ చేతుల మీదుగా బొల్లోజు జెన్నయ్యకు అందజేశారు . ఈ కార్యక్రమంలో సురిగి వెంకటేష్ మద్ది లింగయ్య తోటకూరి వీరయ్య చెనగోని యాదయ్య బొల్లోజు నవీన్ కుమార్ తదితరులు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మునుగోడు మండల పార్టీ బిజెపి ఉపాధ్యక్షుడుగా రెండవసారి ఎన్నికయిన కర్నాటి శేఖర్ గౌడ్



**మునుగోడు వెలుతురు మే 23:**
భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా రెండు సారి ఎన్నికయిన కర్నాటి శేఖర్ గౌడ్ నిన్ను గుర్తించి తిరిగి రెండోసారి అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి గారికి మరియు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారికి మరియు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్ గారికి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య.జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం కుమార్ గారికి జిల్లా కార్యదర్శి బుడిగి అశోక్ గౌడ్ గారికి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు నాపై నమ్మకం నుంచి నాకు మండల పార్టీ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు మండలంలో పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో గానీ మండల సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుతున్నాను.


## నూతన వధూవరులకు సమ్మి గౌడ్, వీరు నాయక్‌ల ఆశీర్వాదం



**కేసముద్రం వెలుతురు మే 23:**
కేసముద్రం మండలం బిచ్చానాయక్ తండా కి చెందిన బానోత్ పద్మ-భాష ల కుమార్తె రీతిక వివాహం పెళ్లి కుమారుడు ఈశ్వర్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్, వెంకన్న,కొండేటి కళాధర్,వాంకుడోత్ రాజా నాయక్ తదితరులు పాల్గొన్నరు.

## పలు వివాహ శుభకార్యాలకు హాజరైన సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం వెలుతురు మే 23:**
కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన మాందాటి కళావతి-వెంకట్రెడ్డిల కుమార్తె మనీషా రెడ్డి వివాహం పెళ్లి కుమారుడు రాఘవేంద్ర రెడ్డి వివాహానికి హాజరై, అదేవిధంగా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శారద-నాగేశ్వరరావు ల కుమారుడు సాయి కిరణ్ వివాహం పెళ్లి కుమార్తె మౌనికతో కేసముద్రం మున్సిపాలిటీ హరిహర గార్డెన్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకలకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,కొండేటి కళాధర్,వివో ఏలు తీగల సునీత,మేడి లక్ష్మి,లావణ్య, మాందాటి యాకూబ్ రెడ్డి,మనోజ్ కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణంలో రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి షాపులలోకి నీళ్ళు వచ్చిన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్













**హుస్నాబాద్ వెలుతురు మే 23:**
హుస్నాబాద్ పట్టణంలో రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, షాపులలోకి నీళ్ళు వచ్చిన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు ఆలస్యం వల్లే రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లు , షాపులోకి నీళ్లు.. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాలు మల్లెచెట్టు చౌరస్తా , అనభేరీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట రోడ్డు, పోతారం రోడ్డు వద్ద నాళాలను , కల్వర్టు లను పరిశీలించారు.. పాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారి అధికారులను, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.. పట్టణంలో వర్షం కురిసినప్పుడు ఇబ్బందులు రాకుండా ఉండడానికి తక్షణం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.. వర్షాకాలం సమీపిస్తుండటంతో పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్కతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి పనుల్లో పట్టణంలో పనులు వేగవంతం చేయాలి స్థానికులు సహకరించాలని పట్టణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల డ్రైనేజీ కనెక్టివిటీ పూర్తి కాకపోవడంతో హుస్నాబాద్ లో వర్ష ప్రభావంతో ఇళ్లలోకి షాపులలోకి నీళ్ళు పోయాయి.. ఉదయమే అధికారులతో కాంట్రాక్టర్లతో పనులు పరిశీలిస్తున్నాం.. సాయంత్రం లోపు అన్ని కాలువలు నుండి నీళ్ళు పోయేలా క్లియర్ చేస్తున్నాం ఇబ్బందులు ఉన్న భూముల యజమానులతో మాట్లాడుతున్నాం పట్టణంలో ఇళ్లలోకి దుకాణాల్లోకి నీళ్ళు పోకుండా చర్యలు తీసుకుంటున్నాం స్థానికులు సహకరించాలి మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ప్రతి కల్వర్టు దగ్గర మున్సిపల్ సిబ్బందిని పెట్టి వర్షం పడినప్పుడు నీళ్ళు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి.. బస్వాపూర్ లో పనులు వేగవంతం చేయాలి .. పందిళ్ళ బ్రిడ్జి ,హుస్నాబాద్ నుండి పోతారం పనులు వేగవంతం చేయాలి..ప్రతి రోజు నేను స్వయంగా పర్యవేక్షిస్తున్న పనులు కోఆర్డినేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో అధికారులను కోరాం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కంటాక్టర్ పై చర్యలు తీసుకుంటాం.. లోతట్టు లో ఉన్న ఫ్లాట్ ఓనర్ లు మొరం పోసుకోవాలి..నీళ్ళు నిల్వ లేకుండా చూసుకోవాలి గ్రామ పంచాయతీల్లో స్ట్రీట్ లైట్ లు వెలిగించుకోవాలి.. తీర్మానం చేసి కనెక్షన్ అప్లై చేసుకొని సెంట్రల్ లైటింగ్ వెలిగించుకోవాలి.. తక్షణ కర్తవ్యం పట్టణంలో నీళ్ళు ఎక్కడ నిల్వ ఉండకుండా కాలువలు క్లియర్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నాం

## కార్పొరేట్ల కోసమే మావోయిస్టులను చంపుతున్నారు

- **ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలి.**
- **డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్**

**ఎల్కతుర్తి వెలుతురు మే 23:**
మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, అలియాస్ గంగన్న మరో పాతిక మందికి పైగా అమాయక ఆదివాసీలను ఎన్కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించా లని దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అని అన్నారు. శుక్రవారం రోజున ఎల్కతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు మద్రి శ్రీనివాస్ ,సీపీఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్, మండల సహాయ కార్యదర్శి మద్రి విజయ్, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ తో కలిసి విలేకర్ల సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఫహల్గామ్ ఉగ్రవాద నేరస్తుల ఉనికిని సైతం పసిగట్టి శిక్షించలేని పాలకులు మావోయిస్టుల పేరుతో




ఆదివాసీలను, మావోయిస్టుల్ని హత్య చేసి గర్వంగా ప్రకటన ఇవ్వడం ఫాసిస్టు నీతికి నిదర్శనం అని అన్నారు.అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన "ఆపరేషన్ కగార్" నేడు హత్యాకాండకి బహిరంగ లైసెన్స్ ఇవ్వడం దారణమైన చర్యగా డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి గా తీవ్రంగా ఖండిస్తున్నము అని అన్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో కేంద్ర సాయుధ బలగాల కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు 27 మందికి పైగా మృతి చెందినట్లు తెల్సింది. అయితే నంబాల కేశవరావు అలియాస్ గంగన్న ఒడిస్సా లో అనారోగ్యంతో ఒక ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న సమయంలో పోలీసులు అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురిచేసి హత్య చేశారు. ఒకవైపు శాంతి చర్చలకు మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరుతున్న సమయంలో ఇలాంటి దారుణనికి ఒడిగట్టడం ఫాసిస్టు నీతిని వెల్లడి చేస్తున్నది. ఆపరేషన్ కగార్ ఆపాలని మేధో వర్గాలు, ప్రజాతంత్ర వాదులు బుద్ధి జీవులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర సర్కార్ ని కోరుతున్నా మోడీ, అమిత్ షాల ప్రభుత్వం స్పందించకపోగా తమ నరమేధాన్ని తీవ్రతరం చేసింది. అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, అంతిమంగా అడవి సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఫహల్గామ్ "ఉగ్రదాడి" క్రూర నేరస్తుల నుండి పర్యాటకులకు భద్రత కల్పించడానికి, ఆ దాడి తర్వాత నేరసుల్ని బంధించి శిక్షించడానికి లేని శ్రద్ధ శాంతి చర్చల్ని కోరుతున్న మావోయిస్టు పార్టీ మీద కేంద్రీకరణ చేస్తున్న క్రూర విధానాన్ని ఖండిస్తున్నాము. కగార్ ఆపరేషన్ ని వెంటనే ఆపాలనీ, సైనిక బలగాలను వెనక్కి రప్పించాలనీ, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము చేస్తున్నాం. సమావేశంలో ఆరెపల్లి చంద్రమౌళి, మోహన్ రెడ్డి, అంబాలబాలస్వామి, వేముల కుమారస్వామి, వేముల కృష్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్పోరేషన్ ద్వారనే నీర కేప్ నిర్వహించాలి

***ప్రభుత్వాన్ని కోరిన గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్***

**హైదరాబాద్ వెలుతురు మే 23:**
గీత కార్పోరేషన్ ద్వారనే నీరా కేప్ నిర్వహించాలని నిరుపేద గీత వృత్తిదారులకు ఉపాధి కల్పన కల్పించాలని. గీత కార్పోరేషన్ ద్వారా వచ్చిన ఆదాయంతో గీతన్నల సంక్షేమం కోసం కృషిచేసే విధంగా కృషి చేయాలని, పాడి పరిశ్రమ మాదిరిగా నీరా పరిశ్రమను అబివృద్ధి చేసే విధంగా ఒక సమగ్ర విదానం రూపొందించి ముందుకు పోతే కల్లుగీత వృత్తికి గీత వృత్తిదారులకు గీత కార్పోరేషన్ ఉజ్వలమైన దారి వేసిన వారిమౌతమని ఈ విషయంలో గౌడ కల్లుగీత సంఘాలతో సమవేశం ప్రభుత్వం వెంటేనే ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసుకోవాలని. అప్పటివరకు నీరా కేప్ టెండర్లు నిలివేయలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరా కేఫ్ టెండర్లు పిలిచే ముంథు గౌడ కల్లుగీత సంఘాల తో కనీసం సంప్రదించకుండ ముందుకు పోవడం బాదకరమని ఆయన అన్నారు. ఈ వేలం వేయడం ద్వారా ఏ ఒక్క సామాన్య గీతా వృత్తిదారుడికి కానీ గౌడ సామాజిక వర్గానికి కానీ ఒరిగేది ఏమి లేదని నిజమైన వృత్తిదారులకు న్యాయం జరగాలి అంటే గీత కార్పోరేషన్



ద్వారనే నీరా కేప్ నిర్వహణ జరగేల కృషి చేయాలని ప్రభుత్వ పెద్దలను కోరుతున్నామని ఆయన అన్నారు నీరా కేప్ నడిపే సమగ్ర సమర్ధత కల్లుగీత కార్పోరేషన్ కు ఉన్నదని గతంలో బాగ్యనగర్ నీరా సొసైటి 1993-94 సంవత్సర కాలంలో సమర్ధంగా నడిపిన చరిత్ర ఉన్నదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో నెక్లేస్ రోడ్ లో నిర్మితమైన నీరా భవనం అందుబాటులోకి రావడం వల్ల అద్బుతంగా గీత కార్పోరేషన్ ద్వారా నడిఫే యంత్రంగం ప్రస్తుతం ఉందని, నీరా సేకరణ కోసం ఇప్పటికే నందనం, చరికొండ, సర్వేల్ మరియు మునిపల్లి ప్రాంతాల్లో నీరా ప్రాసెసింగ్ మరియు సేకరణ కేంద్రాలు అందుబాటు లోకి వచ్చి ఉన్నాయని కెరళ రాష్ట్రం మాదిరిగా నీరా బోర్డులు ఏర్పాటు చేసి గీత కార్పోరేషన్ ధ్వారనే నిర్వహించే విదంగా చూడాలని ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని అంబాల నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు .



వీరపట్టణ మున్సిపల్ బీజేవైఎం జనరల్ సెక్రటరీ ఆకుల సంతోష్ నాన్న గారి దశధిన కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ సభ్యులు భోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, వీరపట్టణ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ మరియు రామస్వామి జరిగే శీను తదితరులు పాల్గొనడం జరిగింది

**ఇబ్రహీంపట్నం వెలుతురు మే 23:**

## బెంగుళూరులోనూ కరోనా కలకలం

- **తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ**



**బెంగళూరు,మే 23( వెలుతురు):**
కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు- తేలింది.

## 8లక్షల లంచం డిమాండ్

- **టౌన్‌ప్లానర్ విఠల్ రావు పట్టివేత**

**హైదరాబాద్,మే 23( వెలుతురు):**
జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు నిర్వహించారు. బిల్డింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టల్ రావు పట్టుబడ్డారు. విటల్ రావును ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. విటల్ రావుకు సంబంధించిన మూడు చోట్ల దాడులు కొనసాగు తున్నాయి. రెండు బిల్డింగ్లకు ఎన్వోసీ ఇవ్వడానికి ఎనిమిది లక్షల డిమాండ్ చేసినట్లు- అధికారులు గుర్తించారు.. నాలుగు లక్షలు తీసుకొని మరో నాలుగు లక్షలు డిమాండ్ చేయడంతో వెంకట్ అనే వ్యక్తి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కాగా.. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచాలు తీసుకునే వారిపై ఏసీబీ కఠిన చర్యలు తీసుకుంటుంది. బాధితుల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే వారిపై నిఘా పెట్టి ఆధారాలతో సహా వారిని అరెస్ట్ చేస్తుంది. ఎవరైనా అధికారులు లంచం తీసుకునేటప్పుడు దొరికితే అంతే సంగతులు. వారికి సంబంధించిన డేటా మొత్తం తీసి వారి ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లంచాలు తీసుకున్న అధికారి ఆదాయం ఎం? ఆదాయానికి మించి ఎన్ని ఆస్తులు ఉన్నాయని తెలుసుకొని కేసు నమోదు చేస్తున్నారు. తాజాగా అసిస్టెంట్ టౌన్ ఎ÷-లానర్ విట్టల్ రావు ఆస్తులు ఎక్కడ ఉంటే అక్కడ ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. త్వరలో పూర్తి వివరాలు తెలియనున్నాయి.

# ఇంజనీరింగ్ కనీస ఫీజు రూ.50 వేలు




**హైదరాబాద్, మే 23, ( వెలుతురు)**

రాష్ట్రంలో రాబోయే మూడేండ్లకు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజుల ఖరారు చివరి దశకు చేరింది. ఇప్పటికే మెజార్టీ ప్రైవేట్ కాలేజీల్లో ఫీజులు ఫైనల్ కాగా, కొన్నింటిపై ఇంకా చర్చలు జరుగుతున్నాయి. అయితే, ఈసారి మినిమమ్ ఫీజును రూ.50 వేలు చేయాలనే యోచనలో అధికారులు ఉన్నారు. మరోపక్క ఫీజు అత్యధికంగా 2 లక్షలు దాటనున్నది. ఈనెలాఖరులో ఇంజినీరింగ్ ఫీజులపై స్పష్టత రానున్నది. స్టేట్ లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో 2025%-26, 2026-27, 2027-%28 విద్యా సంవత్సరాలకు గానూ ఫీజులను నిర్ణయించేందుకు తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) ఇప్పటికే పలు మార్లు సమావేశమైంది. ఫీజుల ఖరారుకు టీఏఎఫ్ఆర్సీకి 157 కాలేజీలు దరఖాస్తు చేసుకోగా, ఆయా కాలేజీల పత్రాలను పరిశీలించారు. దీంట్లో ఫీజుల ఖరారు ఓ కొలిక్కి వచ్చింది. సర్కారు కాలేజీలలో ప్రస్తుతం మినిమమ్ ఫీజు రూ.35వేలు ఉండగా, దాన్ని అలాగే కొనసాగించాలని నిర్ణయించారు. ప్రైవేటు కాలేజీల్లో మినిమమ్ ఫీజు రూ.45వేలు ఉండగా, దాన్ని రూ.50 వేలకు పెంచాలని టీఏఎఫ్ఆర్సీ ప్రతిపాదనలు రెడీ చేసింది. దాదాపూ ఇది ఖరారయ్యే చాన్స్ ఉంది. అత్యధికంగా 4 ప్రైవేట్ఇంజినీరింగ్ కాలేజీల్లో రూ. 2 లక్షలకు పైగా ఫీజులు ఉండే అవకాశం ఉంది. ఈ విషయాన్ని మేనేజ్మెంట్లతో జరిగిన సమావేశంలోనూ ఆయా యాజమాన్యాలకు తెలిపి, వారితో ఒప్పుకున్నట్టు టీఏఎఫ్ఆర్సీ అధికారులు సంతకాలూ చేయించుకున్నారు. ఇక అధికారికంగా ప్రకటించడమే ఉంది. గత బ్లాక్ పీరియడ్?లో 38 కాలేజీల్లో లక్షకుపైగా ఫీజు డిసైడ్ చేశారు. ఈ సారి ఆ సంఖ్య డబుల్ అయ్యే అవకాశాలున్నాయి. గతంలో రూ.80వేలకు పైగా ఫీజులున్న చాలా కాలేజీల్లో రూ.లక్షకు పైగా ఫీజులు ఉండే చాన్స్ ఉంది. ఇప్పటికే పలు కాలేజీలు సర్కారు పెద్దలను కలిసి.. ఫీజులు పెంచాలని విజ్ఞప్తులు చేస్తున్నాయి. 25 కాలేజీలు మినహా.. మిగిలిన కాలేజీలు భారీగా ఫీజులు పెంచాలని టీఏఎఫ్ఆర్సీకి ప్రతిపాదనలు ఇచ్చాయి. వీటిపై టీఏఎఫ్ఆర్సీ 3 సార్లు సమావేశమై.. చర్చలు చేసింది. సుమారు 40 కాలేజీల్లో ఫీజులపై కమిటీలో భిన్నాభిప్రాయాలు వచ్చినట్టు తెలుస్తున్నది. దీంతో ఆయా కాలేజీలపై మరోసారి సమావేశంలో చర్చించాలని డిసైడ్ అయ్యారు. అప్పటి వరకూ కాలేజీలు ఇచ్చిన వివరాలపై మరోసారి వెరిఫై చేస్తున్నట్టు సమాచారం. అయితే, ఈ నెలాఖరులోపు ఇంజినీరింగ్ ఫీజులను ఖరారు చేయాలని సర్కారు భావిస్తున్నది. టీఏఎఫ్ఆర్సీ ఇచ్చిన ఫీజుల వివరాలతో ప్రభుత్వం అధికారికంగా జీవో రిలీజ్ చేయనున్నది.

# మత సామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై ఈనెల 26న జరుగు సదస్సును జయప్రదం చేయండి:సిపిఎం

**ఆత్మకూర్, మే 23, ( వెలుతురు)**

పహల్ గాం లో ఏప్రిల్ 22న 26 మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొనడం జరిగింది. ఉగ్రవాద దాడిని ఖండించడంలో దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత సమైక్యత స్ఫూర్తి ప్రజలందరినీ ఒక తాటిపై నిలిపిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల నాయకులు చంద్ర వారి వెంకటేశ్వర్లు లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సుదర్శన వర్మ భవన్ నందు ఉగ్రవాద వ్యతిరేక పోరాటమా? అమెరికాకు లొంగుబాటా? మతసామరస్యం దేశ సమగ్రత పరిరక్షణకై ఈ నెల 26న పట్టణంలోని థెరిస్సా కాలేజీలో జరుగు సదస్సు ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి గారు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది ఇందులో నేపాలకు చెందిన ఒకరు మన రాష్ట్రానికి చెందిన చంద్రమౌళి మధుసూదన్ రావు గారు బలైనారు. ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజనను తీసుకురావాలని మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారు. మన విదేశాంగ కార్యదర్శి మతపరమైన విభజన తీసుకురావడానికి ఈ ఉగ్ర దాడి జరిగిందని స్పష్టంగా ప్రకటించారు. దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి పథకాన్ని వమ్ము చేశారు మతోన్మాద శక్తులకు ఇది నచ్చలేదు ప్రేరేపిత ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్ భారత ప్రభుత్వం అమలు చేసింది కానీ కొన్ని శక్తులు ఉగ్రవాదానికి మతంతో ముడి వేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారు ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని వదిలేసి ఒక బుద్ధితో మతోన్మాదం ముస్లిం వ్యతిరేకతను రెచ్చగొట్టి దేశాన్ని బలహీనపరుస్తున్నారు. ఇలాంటి శక్తుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండి ఎదుర్కోవాలని వారు కోరారు కులం మతం జాతిభేదం లేకుండా మన సమాజంలోని అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతకంపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ఉగ్రవాద కాల్పుల నుండి బయటపడిన వారిని కాపాడింది ముస్లిం సోదరులేనని బాధితులు బహిరంగంగా ప్రకటించారు ముస్లింలు అంటే ఉగ్రవాదులు కాదని వారు అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏ కోన్ ముఖంగా ఖండించాయి. అయినప్పటికీ ముస్లింలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విద్వేషపూరితమైన ప్రచారం కొనసాగుతున్నది. ఆ పేరుతో అనేకచోట్ల మైనారిటీలపై మతోన్మాదం ముష్కరులు దాడి చేస్తున్నారు. ప్రజల ఐక్యతను దెబ్బతీసి పక్కదారి పట్టించేటువంటి చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించకూడదని టెర్రరిస్టుల హత్యాకాండను వారి ఉద్వేశ పూరిత భావజాలాన్ని మెజార్టీ మతోన్మాదంతో ఎదుర్కోలేరు. ప్రజల సమైక్యత పైన లౌకిక విలువల పైన ఆధారపడి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం సాగాలని వారు కోరారు. ఈ తరుణంలో ఈ నెల 26వ తేదీన ఉదయం 10 గంటలకు పట్టణంలోని తెరిస్సా కాలేజీలో జరుగు సదస్సుకు పట్టణంలోని ప్రజలు మేధావులు లౌకికవాదులు సమైక్యతవాదులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు సిపిఎం పార్టీగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డి రామ్ నాయక్ వీరన్న,మాభాష తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు జగిత్యాల విద్యార్థులు

**జగిత్యాల, మే 23, ( వెలుతురు)**

జగిత్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 14,17 జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు శుక్రవారం జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహించారు.గెలుపొందిన క్రీడాకారులను శనివారం నుండి మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలను జిల్లా కవి గాయకుడు గోవిందుల జలపతి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గువ్వ శ్రీనివాస్ పాదం మహేందర్ ప్రారంభించారు.జిల్లా వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు బాక్సింగ్ పోటీలో పాల్గొన్నారు. అండర్14 కేటగిరీలో వినయ్,సాయి,దుగ్యాల రాఘవు రావు, అఖిల్, రిశీథ్, శ్రీచరన్,చరణ్ సాయి అండర్ 17 లోకేష్,శ్రీకర్, శివ అక్షయ్ బాలికలలో స్వరాలి, తేజస్విని ఎంపికయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా క్రీడా ల అధికారి రవికుమార్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాగర్, జాయింట్ సెక్రటరీ అరుణ్ , సభ్యులు మహిపాల్ రాజు రాజేందర్, పాదం తిరుపతి,కోచ్ లు వంశీకృష్ణ, నవీన్ లు క్రీడాకారులను అభినందించారు

# సామాజిక ఉద్యమకారుడు, గొప్ప మానవతావాది, లోక్ సత్తా ఉద్యమ నాయకుడు నరేడ్ల శ్రీనివాస్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్








**కరీంనగర్ జిల్లావెలుతురు మే 23:**

కరీంనగర్ ఫిలిం సొసైటీ లో సామాజిక ఉద్యమకారుడు, గొప్ప మానవతావాది, లోక్ సత్తా ఉద్యమ నాయకుడు నరేడ్ల శ్రీనివాస్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర ఇతర ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నరేడ్ల శ్రీనివాస్ సామాజిక ఉద్యమకారుడు, లోక్ సత్తా ఉద్యమ నాయకుడు, వినియోగదారుల పక్షాన పోరాడారు.. మాజీ మంత్రి చొక్కారావు గారు దగ్గర అనేక అంశాల పై చర్చించే వాళ్ళం 1987 లో ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ అధ్యక్షుడు అయినా తరువాత చొక్కారావు గారితో సత్యనారాయణ రావు గారితో సన్నిహితం ఏర్పడింది.. శ్రీనివాస్ గారు నేను మహారాష్ట్ర రాలేగావ్ సిద్ధి వెళ్ళి అక్కడ నీటి వినియోగాన్ని పరిశీలించారు వినియోగదారుల పక్షాన , సమాచార హక్కు దారుడిగా పోరాడారు,ఫిలిం సొసైటీ లో కీలక సభ్యుడిగా ఉన్నారు శ్రీను అన్న కి ఇంట్లో మంచి సపోర్ట్ ఉండేది 2004 లో నేను ఎమ్మెల్యే గా పోటీ చేసినప్పుడు యూనియన్ బ్యాంక్ కి వెళ్తే ల్యాండ్ పేపర్స్ పెట్టినప్పుడు ఎంతో సహాయం చేశారు తన వృత్తి జీవితం బ్యాంక్ ఉద్యోగి కి కూడా అనేక మందికి సహాయం చేశారు.. బ్యాంకు లో స్కీమ్స్ , లోన్స్ ఇప్పించారు నీతి నిజాయితీ ,పారదర్శకంగా ఉండాలని శ్రీను అన్న దగ్గర అనేక మంచి విషయాలు నేర్చుకున్నాం చొక్కా రావు గారిని ఎలా మర్చిపోలేమో శ్రీను అన్న నీ కూడా మర్చిపోలేము.. చొక్కా రావు గారితో అనేక సంవత్సరాలు కలిసి పని చేశాం జిల్లా అభివృద్ధికి పని





చేస్తాం.. ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం.. చొక్కా రావు దగ్గర నేర్చుకున్న మంచి పని ప్రజలకు ఉపయోగపడేలా చేస్తాం మీ పిల్లలను చదివించి ప్రయోజకులను చేశారు.. చొక్కారావు గారి శిష్యుడిగా శ్రీను అన్న విగ్రహాన్ని ఆవిష్కరణ చేయాలని ఉన్న ఆయన అర్ధాంగి గా మీరే ఆవిష్కరిస్తే బాగుంటుంది ఆయన చేసిన మంచి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతాం ఫిలిం సొసైటీ కి మంచి స్థలం సేకరించండి..స్థల సేకరణకు కలెక్టర్ గారు సానుకూలంగా ఉన్నారు నిధులు ఇప్పించే బాధ్యత నాది. ఈ జిల్లాకు పైడి జయరాజ్ లాంటి వారితో ఎంతో చరిత్ర ఉంది నరేడ్ల శ్రీనివాస్ గారి నివాళులు అర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతాం, పిల్లలు , యువత గంజాయి కి దూరంగా ఉంచి ఆ బారిన పడకుండా తల్లిదండ్రులు వాటిని నివారించేలా చర్యలు తీసుకుంటాం..

# గ్రూప్, 2, 3 ఇంటర్వ్యూలకు కమిషన్ కసరత్తు

**హైదరాబాద్, మే 23, ( వెలుతురు)**

తెలంగాణలో ఏప్రిల్ నాటికి ఉద్యోగ నియామకాల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావించినా కోర్టు కేసులతో జాప్యం జరుగుతోంది.ప్రాధాన్యత క్రమంలో గ్రూప్ 1, 2, గ్రూప్ 3 ఉద్యోగాలను భర్తీ చేయాలని భావించినా ఆలస్యమైంది.గ్రూప్ 1 వ్యవహారం కొలిక్కి రావడంతో గ్రూప్2, 3 సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపడతారు.తెలంగాణ గ్రూప్ 1 నియామక ప్రక్రియ కొలిక్కి వస్తుడంటంతో మిగిలిన ఉద్యోగ నియామకాలను కొలిక్కి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గ్రూప్-1 సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిలిపివేయాలంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడం, పిటిషనర్లకు న్యాయస్థానం జరిమానా విధించడంతో గ్రూప్1 సర్టిఫికెట్వ వెరిఫికేషన్ తుది తీర్పుకు లోబడి నిర్వహించారు.గ్రూప్1 వ్యవహారంపై కమిషన్ వాదనలతో కోర్టులో న్యాయ వివాదం కొలిక్కి వచ్చిన వెంటనే టీజీపీఎస్సీ మిగిలిన ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన కసరత్తు పూర్తి చేయాలని కమిషన్ భావిస్తోంది.తెలంగాణలో 2,171 గ్రూప్-2, 3 పోస్టుల భర్తీకి కమిషన్ కసరత్తు ప్రారంభించింది,. రాత పరీక్షల్లో జనరల్ ర్యాంకింగ్ ఆధారంగా అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన చేపట్టేందుకు పరిపాలన ప్రక్రియను టీజీపీఎస్సీ ఇప్పటికే పూర్తి చేసింది.ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్లు, మొత్తం పోస్టుల సంఖ్య ఆధారంగా 1:11 నిష్ప త్తిలో అభ్యర్థుల జాబితా ప్రకటించనుంది. గ్రూప్2, గ్రూప్ 3 ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఇప్పటికే ఆలస్యం కావడంతో వెంటనే చేపట్టడమో, గ్రూప్ 3 పోస్టింగుల ప్రక్రియ పూర్తయ్యాక చేపట్టాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.783 గ్రూప్2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 15, 16 తేదీల్లో రాత పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలకు ,49,964 మంది హాజరయ్యారు. ఓఎంఆర్ పత్రాల్లో పొరపాట్లు చేయడం, బబ్లింగ్ సరిగా చేయకపోవడం వంటి కారణాలతో 13,315 మంది అభ్యర్థులను కమిషన్ అనర్హులుగా ప్రకటించింది.మరోవైపు గ్రూప్-2 పరీక్షలు పూర్తైన మూడు నెలల్లోపే జనరల్ ర్యాంకు జాబితా టీజీపీఎస్సీ ప్రకటించింది. పరీక్ష రాసిన వారిలో 2,36,649 మందికి వచ్చిన మార్కులతో జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది మార్చి 11న విడుదల చేశార్ను.గ్రూప్-3 రాత పరీక్షల జనరల్ ర్యాంకింగ్ కూడా ఇప్పటికే విడుదలైంది. గ్రూప్ 3లో 1,388 పోస్టుల భర్తీకి 2024 నవంబరు 17, 18 తేదీల్లో నిర్వహించిన రాత పరీక్షలకు 2,67,921 మంది హాజరయ్యారు. పరీక్షల్లో నిబంధనలు పాటించని 18,364 మందిని పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనర్హులుగా ప్రకటించింది.మిగిలిన 2,49,557 మంది అభ్యర్థులతో మార్చి 14న జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదలైంది. ఏప్రిల్ నెలాఖరుకు అన్ని నియామకాలు పూర్తి చేయాలని కమిషన్ భావించినా గ్రూప్-1పై న్యాయవివాదాలు రావడంతో గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాలకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆలస్యమైంది.గ్రూప్-1 నియామక ప్రక్రియ పూర్తి కాకుండా గ్రూప్-2, 3 ఎంపికలు ప్రారంభిస్తే పోస్టుల్లో ఖాళీలు మిగిలిపోతాయని కమిషన్ భావిస్తోంది. మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా ప్రాధాన్య క్రమంలో పోస్టుల్ని భర్తీ చేయాలని యోచిస్తోంది.స్త్రీ శిశు సంక్షేమ శాఖలో సీడీపీవో, మేనేజర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసింది. 2022లో విడుదలైన 23 పోస్టులకు 19,812 మంది దర ఖాస్తు చేశారు. 2023 జనవరిలో ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత టీజీపీఎస్సీ పరీక్షల పేపర్ లీక్ కావడంతో ఈ ఏడాది జనవరి 3,4 తేదీల్లో మరోసారి ఆన్లైన్ పరీక్ష నిర్వహించారు. దీని ఆధారంగా మల్టీ జోన్ 1,2 ఫలితాలను విడుదల చేశారు. కమిషన్ వెబ్సైట్లో ఫలితాలు అందుబాటులో ఉంటాయి.

# హార్వర్డ్ యూనివర్సిటీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాక్

## *2025-26 విద్యా సంవత్సరం నుంచి వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం*

**వాషింగ్టన్ మే 23, ( వెలుతురు)**

ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకిచ్చారు. ఇప్పటికే యూనివర్సిటీకి ఫెడరల్ నిధుల్లో కోత పెట్టిన ట్రంప్.. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాశారు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. దీంతో ఇకపై హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో కొత్తగా విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు నిలిచిపోనున్నారు. ఇప్పటికే వర్సిటీలో చదవుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావడమో లేదా దేశం విడిచి వెళ్లడం చేయాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు.దీంతోపాటు విదేశీ విద్యార్థులు వీసాలు, అమెరికాలో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థ అయిన యూనివర్సిటీ స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (రాజుఎxూ) సర్టిఫికేషన్ కూడా రద్దు చేసినట్లు వెల్లడించారు. ట్రంప్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో భారతీయ విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది.కాగా, హార్వర్డ్లో హింసను, యూదు వ్యతిరేకతను ప్రోత్సహించడం, చైనా కమ్యూనిస్టు పార్టీతో కలిసి పనిచేయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని క్రిస్టి నోయెమ్ అన్నారు. విదేశీ విద్యార్థులను నమోదు చేసుకోవడం ఓ హక్కు కాదని, అది ఓ అర్హత మాత్రమేనని పేర్కొన్నారు. వర్సిటీలు విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారు చెల్లించే అధిక ఫీజులతో ప్రయోజనం పొంది బిలియన్ డాలర్ల మేర నిధులు సమకూర్చుకుంటున్నాయని ఎక్స్







వేదికగా చెప్పారు. అయితే ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం తీవ్రంగా ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొంది. ఇది యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశమని వెల్లడించింది.అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలుపొందినప్పటి నుంచి హార్వర్డ్ యూనివర్సిటీపై వేధింపులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అడ్మిషన్ విధానాలు, ఆడిట్, కొన్ని స్టూడెంట్ క్లబ్ల గుర్తింపు రద్దు వంటి సంస్కరణలు చేపట్టాలని ట్రంప్ సర్కార్ కోరింది. దీనికి వర్సిటీ స్పందించకపోగా ప్రభుత్వానికి లొంగేది లేదని స్పష్టం చేసింది. తమ స్వాతంత్ర్యం, రాజ్యాంగ హక్కుల విషయంలో రాజీ పడలేదని స్పష్టం చేసింది. తాము చట్ట ప్రకారమే నడుచుకుంటామని.. ప్రభుత్వ యంత్రాంగం కూడా వాటికి అనుగుణంగానే వ్యవహరించాలని కోరింది. దీంతో హార్వర్డ్పై ట్రంప్ పలు ఆంక్షలు విధిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఏప్రిల్లో ఆ వర్సిటీకి అందాల్సిన 2.2 బిలియన్ డాలర్ల ఫెడరల్ నిధులను స్తంభింపజేశారు. అనంతరం విశ్వవిద్యాలయానికి అందించే ఫెడరల్ నిధులను నిలిపివేశారు. ప్రభుత్వ డిమాండ్లను నెరవేర్చే వరకు హార్వర్డ్కు ఎటువంటి కొత్త గ్రాంట్లు మంజూరుచేసేది లేదని స్పష్టం చేశారు. తాజాగా విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను నిషేధించారు.అమెరికాలో పురాతన, సంపన్న విశ్వవిద్యాలయాల్లో హార్వర్డ్ ఒకటి. ఈ యూనివర్సిటీలో ప్రతీ ఏడాది 140 కంటే ఎక్కువ దేశాల నుంచి విద్యార్థులు అడ్మిషన్లు పొందుతున్నారు. ఒక్క మసాచుసెట్స్లోని హార్వర్డ్ కేంబ్రిడ్జ్ క్యాంపస్లోనే దాదాపు 6,800 మంది విదేశీ విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులే ఉండటం గమనార్హం.

వెలుతురు జనరల్ వార్తలు
https://epaper.velthuru.com

# కర్ణాటకలో పుంజుకుంటున్న బీజేపీ...

## కాంగ్రెస్ కు తగ్గుతున్న ఆదరణ





**కర్ణాటక వెలుతురు మే 23:**

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ, కొడెమో టెక్నాలజీస్ సంయుక్తంగా నిర్వహించిన “పల్స్ ఆఫ్ ది కర్ణాటక స్టేట్” సర్వేలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత కనిపిస్తుండగా, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని వెల్లడైంది. తొలి 24 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదరణ తగ్గుతున్న దశలో రానున్న 36 నెలలు కాలం కాంగ్రెస్ ప్రభుత్వానికి మరింత కీలకం కానున్నది. సాధారణంగా ఏ ప్రభుత్వానికైనా మొదటి దశలో ఉన్న ఆదరణ రెండో దశలో తగ్గుతుంటుంది. మొదటి రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరణ కోల్పోతూ ఉంటే రానున్న 3 సంవత్సరాల కాలంలో తమ ప్రతిష్టను ఏ విధంగా కాపాడుకుంటుందో అన్నది వేచి చూడాలి.

కర్ణాటకలో ఈ రోజు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగితే బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తగ్గిపోయిందని పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ నిర్వహించిన “పల్స్ ఆఫ్ ది కర్ణాటక స్టేట్” సర్వేలో వెల్లడైంది. కర్ణాటకలో 1985 నుండి ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా తదుపరి ఎన్నికల్లో సొంతంగా సంపూర్ణ మెజార్టీ సాధించలేదనే అంశం ఇక్కడ గమనించాల్సిన విషయం. ఇదే ట్రెండ్ ఈ సారి కూడా కొనసాగే అవకాశాలున్నట్లు స్పష్టమౌతోంది. పీపుల్సుల్స్ రీసెర్చ్ సంస్థ, కొడెమో టెక్నాలజీస్ కలిసి రాష్ట్ర వ్యాప్తంగా 10,481 శాంపిల్స్తో 17 ఏప్రిల్ నుండి 18 మే వరకు, నెల రోజులపాటు “పల్స్ ఆఫ్ ది కర్ణాటక స్టేట్” ట్రాకర్ పోల్ నిర్వహించింది.

కర్ణాటకలో 224 అసెంబ్లీ స్థానాలుండగా, మెజార్టీకి కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 113. పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం ఈ రోజు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ప్రస్తుత ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీ 51 శాతం ఓట్లతో 136–159 స్థానాలు, కాంగ్రెస్ 40.3 శాతం ఓట్లతో 62–82 స్థానాలు, జేడీ(ఎస్) 5 శాతం ఓట్లతో 3–6 స్థానాలు గెలుచుకునే అవకాశాలున్నాయని వెల్లడైంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పై ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీజేపీ




10.7 ఓట్ల శాతం స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తోంది.


పహల్గాం ఘటన, అనంతరం ఆపరేషన్ సిందూర్ కూడా బీజేపీకి అనుకూలంగా మారాయి. పాకిస్తాన్తో కాల్పుల విరమణ తర్వాత, అంటే మే 10వ తేదీ తర్వాత బీజేపీకి 1 –1.5 శాతం ఓటర్ల మద్దతు పెరిగినట్టు సర్వేలో స్పష్టమైంది.


2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 42.88 శాతం ఓట్లతో 135 స్థానాలు, బీజేపీ 36 శాతం ఓట్లతో 66 స్థానాలు, జేడీ(ఎస్) 13.29 శాతం ఓట్లతో 19 స్థానాలు గెలుపొందగా, ఈ రెండేళ్ల వ్యవధిలో అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్నట్టు ఈ సర్వేలో వెల్లడైంది.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల తరువాత కర్ణాటకలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రశ్నించినప్పుడు 55 శాతం మంది బీజేపీ, 39.1 శాతం మంది కాంగ్రెస్ అని, 3.6 శాతం మంది జెడి(ఎస్) అని, 2.3 శాతం మంది ఇతరులు అని పీపుల్సుల్స్ –కొడెమో సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

మహిళా ఓటర్లలో బీజేపీకి 48.4 శాతం, కాంగ్రెస్కు 44.6 శాతం మద్దతు లభిస్తుండడంతో కాంగ్రెస్ పై బీజేపీ మహిళా ఓటర్లలో 3.8 శాతం ఆధిపత్యం కనబరుస్తోంది. సిద్దరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా ఆశించిన ఆదరణ పాలకపక్షానికి లభించడం లేదు. పురుష ఓటర్లలో బీజేపీ 51.9 శాతం, కాంగ్రెస్ 38.9 శాతం ఓట్లు సాధిస్తుండడంతో, బీజేపీ కాంగ్రెస్పై 13 శాతం భారీ ఆధిక్యత చూపుతున్నట్టు సర్వేలో వెల్లడైంది.

18 – 25 సంవత్సరాల ఓటర్లలో బీజేపీ 24 శాతం ఆధిక్యతను కాంగ్రెస్ పార్టీపై కొనసాగిస్తోంది. ఇతర వయసు ఓటర్లలో బీజేపీకి 48 శాతం నుండి 51 శాతం ఓట్లు లభిస్తుండగా, కాంగ్రెస్ కు 42 శాతం నుండి 44 శాతం ఓట్లు లభించవచ్చని పీపుల్స్ పల్స్ సర్వే




సంకేతాలు వెల్లడిస్తున్నాయి.

రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కూడా బీజేపీ స్పష్టమైన ఆధిక్యతలో ఉంది. గ్రామీణ ప్రాంతంలో 13.5 శాతం, పట్టణాల్లో 6.6 శాతం కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఆధిక్యతలో ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో జేడీ(ఎస్) 5.7 శాతం ఓట్లు సాధించవచ్చని సర్వేలో వెల్లడైంది. రైతుల్లో బీజేపీకి 53.9 శాతం, కాంగ్రెస్ కు 37.4 శాతం ఓట్లు లభించవచ్చు. 2023 ఎన్నికల్లో రైతు సంబంధిత అంశాలను కీలకంగా ప్రచారం చేసి, సానుకూల ఫలితాలు సాధించిన కాంగ్రెస్ కు ప్రస్తుతం రైతుల్లో కూడా ఆదరణ తగ్గడం గమనించాల్సిన విషయం.

కర్ణాటకలో మత, కుల రాజకీయాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. హిందూ సామాజికవర్గంలో బీజేపీకి 58.5 శాతం ఆదరణ లభిస్తుండగా, కాంగ్రెస్ కు లభిస్తున్న ఆదరణ కేవలం 32 శాతానికే పరిమితమైంది. ముస్లిం సామాజికవర్గంలో 85.5 శాతం ఓట్లతో కాంగ్రెస్ పటిష్టంగా ఉండగా, బీజేపీ కేవలం 9.3 శాతం ఓట్లే పొందే అవకాశం ఉన్నట్లు ఈ సర్వేలో తేలింది.

రాష్ట్రంలోని జనరల్ కేటగిరీ ఓటర్లలో 15.1 శాతం, ఓబీసీల్లో 14 శాతం, ఎస్టీల్లో 22 శాతం ఆధిక్యత బీజేపీ కనబరుస్తోంది. రాష్ట్రంలో కీలకమైన లింగాయత్ సామాజికవర్గంలో బీజేపీకి 78.9 శాతం ఆదరణ లభిస్తుండగా, కాంగ్రెస్కు కురుబా సామాజికవర్గంలో 54.6 శాతం ఆదరణ కనిపిస్తోంది. మరోవైపు ఒక్కలింగాల సామాజికవర్గంలో బీజేపీకి 47.8 శాతం, జేడీ(ఎస్)కు 24.6 శాతం, కాంగ్రెస్ కు 22.9 శాతం ఆదరణ ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది.

సామాజికవర్గాల వారీగా పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ కురుబ, ఆదికర్ణాటక, మాదిగ, మాదర్ సామాజికవర్గాల్లో బీజేపీపై ఆధిక్యత కనబరుస్తుండగా, లింగాయత్(వీరశ్కైవాస్), ఒక్కలింగాస్ నాయక్/నాయక్ వాల్మీకి, మరాఠాస్, విశ్వకర్మ సామాజికవర్గాల్లో బీజేపీ ముందంజలో ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది.

ఎస్సీలో కాంగ్రెస్ పార్టీ 51.5 శాతం ఓట్లు పొందుతుండగా, బీజేపీకి 41.7 శాతం ఓట్లు వచ్చే అవకాశాలున్నాయి. ఎస్సీ సామాజికవర్గంలో బీజేపీపై కాంగ్రెస్ పార్టీకి 9.8 శాతం ఓట్ల ఆధిక్యత లభించే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

కర్ణాటక రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్దరామయ్య అని ఈ సర్వేలో మరోసారి స్పష్టమైంది. రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని ప్రశ్నించినప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు 29.2 శాతం మద్దతు ఇస్తుండగా, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కు 10.7 శాతం, జేడీ(ఎస్) నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్.డి.కుమారస్వామికి 7.6 శాతం, బీజేపీ నేత మాజీ ముఖ్యమంత్రి బీ.ఎస్.యడియురప్పకు 5.5 శాతం, కర్ణాటక బీజేపీ అధ్యక్షులు బీ.వై. విజయేంద్రకు 5.2 శాతం ప్రజలు మద్దతు ఇస్తున్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది.

కర్ణాటక రాష్ట్రంలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై ప్రజాభిప్రాయం సేకరించగా ప్రభుత్వం పనితీరు బాగుందని లేదా చాలా బాగుందని 48.4 శాతం మంది, 32 శాతం మంది బాగోలేదు లేదా ఏమాత్రం బాగోలేదని చెప్పగా, ప్రతి ఐదుగురు ఓటర్లలో దాదాపు ఒకరు ప్రభుత్వ పనితీరు యావరేజీగా (పర్వాలేదు) ఉందని చెప్పారు. మరో అత్యంత కీలకాంశం ఏమిటంటే, గత బీజేపీ ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే నయమని 48 శాతం మంది భావించగా, దీన్ని 55.2 శాతం బీజేపీ ఓటర్లు, 54.7 శాతం జేడీ(ఎస్) ఓటర్లు అంగీకరించలేదు.

వచ్చే లోక్సభ ఎన్నికల తరువాత దేశానికి ఎవరు ప్రధాన మంత్రి అయితే బాగుంటుందని ప్రశ్నించగా నరేంద్ర మోదీకి 59.1 శాతం, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి 17.3 శాతం, కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు 2.3 శాతం మద్దతు లభించింది. మరోవైపు 10.9 శాతం మంది బీజేపీ నేత, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కు ప్రధాన మంత్రి పదవి కోసం మద్దతు పలికారు. స్థూలంగా కాంగ్రెస్ ఓటర్లలో రాహుల్ గాంధీకి 40.6 శాతం మద్దతు పలుకుతుండగా, 37 శాతం మోదీకి అనుకూలంగా ఉన్నారు. బీజేపీ, జేడీ(ఎస్) ఓటర్లలో 73 శాతం మంది మోదీ వెంటే ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం పనితీరుపై ఓటర్లను ప్రశ్నించగా 66.3 శాతం అనుకూలంగా ఉన్నారు. ఆశ్చర్యకరంగా కర్ణాటకలోని కాంగ్రెస్ ఓటర్లలో 59.3 శాతం మంది కేంద్ర ప్రభుత్వ పనితీరు చాలా బాగుందని లేదా బాగుందని అభిప్రాయపడడం ఇక్కడ గమనించాల్సిన విషయం.

కర్ణాటక రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదికపై ప్రజాభిప్రాయం సేకరించినప్పుడు 26.3 శాతం ఓటర్లు ఈ నివేదికను విశ్వసిస్తున్నామని చెప్పగా, 16 శాతం మంది కొంత వరకు విశ్వసిస్తున్నామన్నారు. 35 శాతం మంది ఈ నివేదికను విశ్వసించడం లేదని తమ అభిప్రాయాన్ని తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులైన ఓటర్లలో ఈ నివేదికపై 34.6 శాతం మంది పూర్తిగా విశ్వసిస్తున్నామని చెప్పగా 21.7 శాతం ఈ నివేదికను విశ్వసించడం లేదని, 16.4 శాతం మంది కొంత మేర విశ్వసిస్తున్నామని తెలిపారు. బీజేపీ ఓటర్లలో 43.3 శాతం, జేడీ(ఎస్) ఓటర్లలో 50 శాతం మంది నివేదికపై నమ్మకం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కులగణనపై సామాజికవర్గాల వారీగా పరిశీలిస్తే లింగాయత్, ఒక్కలింగాల ఓటర్లలో 50 శాతం మంది కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన నివేదికను విశ్వసించడం లేదని సర్వేలో వెల్లడైంది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో 37 మంది ఎమ్మెల్యేలున్న లింగాయత్లు, 23 మంది ఎమ్మెల్యేలున్న ఒక్కలింగాలు కులగణనను అశాస్త్రీయంగా ఉందని పేర్కొనడం విశేషం. కురుబ (33 శాతం), మాదిగలు (45.1 శాతం) కులగణన నివేదికను విశ్వసిస్తున్నారు.

2023లో కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీలను తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి అధికారంలో వచ్చిన తరువాత ఈ 5 గ్యారంటీలను అమలు చేయడం ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు సంవత్సరాల కాలంలో అమలు చేస్తున్న 5 గ్యారంటీలపై ప్రజాభిప్రాయం సేకరించగా 45.4 శాతం ‘గృహ లక్ష్మి’ పథకానికి జై కొట్టగా, ‘యువనిధి’ పథకానికి కేవలం 2 శాతం మంది మాత్రమే బాగుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీలపై కేవలం 3 శాతం ఓటర్లకు మాత్రమే అవగాహన లేదని సర్వేలో వెల్లడి కావడాన్ని బట్టి సదరు పథకాలపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉందని స్పష్టమౌతోంది.


కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 గ్యారెంటీల అమలుకు 2025 –26 బడ్జెట్లో రూ.51,034 కోట్లు కేటాయించింది. ఇందులో ‘గృహలక్ష్మి’ పథకం కింద 1.22 కోట్ల మంది మహిళా లబ్దిదారులకు నెలకు రూ.2000 పంపిణీ కోసం రూ.28,608 కోట్లు, ‘గృహజ్యోతి’ పథకం కింద 1.62 కోట్ల వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం రూ.10,100 కోట్లు, ‘శక్తి’ పథకంలో భాగంగా ప్రతి నెల 50 లక్షలకుపైగా బస్సు ప్రయాణం చేస్తున్న మహిళల ఉచిత ప్రయాణానికి రూ.5,300 కోట్లు, ‘యువనిధి’ పథకం కింద నమోదు చేసుకున్న 2.58 కోట్ల యువత కోసం నిరుద్యోగ భృతికి రూ.286 కోట్లు బడ్జెట్లో కేటాయించారు. ‘అన్న భాగ్య’ పథకం కింద 4.21 కోట్ల లబ్దిదారులకు అదనంగా ఐదు కిలోల ఉచిత బియ్యం బదులు నగదు అందిస్తున్నారు.

విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం నిధులను కేటాయించింది. ప్రభుత్వ పాఠశాలల కోసం రూ.8000 కోట్లు, ఓబీసీ మైనార్టీల నూతన స్కాలర్షిప్స్ కోసం రూ.500 కోట్లు కేటాయించారు. కోటి మందికి ప్రయోజనం కలిగేలా ఆర్యోగ బీమా అమలు చేయడంతోపాటు 200 పీహెచ్సీల అభివృద్ధి చేశారు. గ్రామీణ కుటుంబాలకు లక్ష పట్టాలను అందించి వారికి యాజమాన్య హక్కులు కల్పించారు.

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై భారీగా ప్రచారం చేస్తున్నా వాటి అమలులో ఎదురవుతున్న అనేక ఇబ్బందులతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలొస్తున్నాయి. లబ్దిదారులను ఎంపిక చేయడంలోనే లోపాలున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులకు రుణమాఫీ పాక్షికంగానే అమలైనట్టు విమర్శలున్నాయి. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాదరణ తగ్గుదలకు కారణమవుతున్నట్టు పీపుల్స్ పల్స్ సర్వేలో వెల్లడైంది.

నిత్యావసర ధరలు పెరుగుదల, సర్వీసు చార్జీలపై మధ్య తరగతి, పట్టణ ఓటర్లు అసంతృప్తిగా ఉన్నట్టు సర్వేలో కనిపించింది. ఒకవంక ఉచిత పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరోపక్క పాలు, నీరు, విద్యుత్, చమురు, ప్రజా రవాణా చార్జీలను పెంచడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం కనిపిస్తోంది.


రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి, మంత్రులు,





ఎమ్మెల్యేలపై పలు అవినీతి ఆరోపణల కారణంగా ప్రభుత్వ ప్రతిష్ట ప్రజల్లో దెబ్బతిన్నదని సర్వేలో వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీలో 2023 ఎన్నికల్లో ఉన్న ఐక్యత ఇప్పుడు లేదు. ప్రధానంగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఉప ముఖ్యమంత్రి డీ.కే.శివకుమార్ మధ్య విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండడం కాంగ్రెస్కు ప్రతికూలంగా మారుతోంది. బీజేపీ కూడా గ్రూపు తగాదాలతో సతమతమవుతోంది. ఈ కారణంగానే ఇప్పటికి కూడా రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని ప్రశ్నించినప్పుడు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారే ఉన్నారు తప్ప బీజేపీ వారెవరికీ ఆ స్థానాలు దక్కలేదు.

అధిక సామాజికవర్గాల్లో, గ్రామీణ, పట్టణాల్లో, మహిళల్లో, పురుషుల్లో, రైతుల్లో, యువతలో ఇలా అన్ని వర్గాల్లోనూ బీజేపీ ఆధిపత్యం కనబరుస్తున్నా సర్వేలో ఆ పార్టీ నుండి ముఖ్యమంత్రి అభ్యర్థిగా పోటీకి సరైన నాయకుడిని ఓటర్లు ఎంపిక చేయకపోవడానికి ప్రధాన కారణం బీజేపీలో నాయకత్వ లోపమే. మరోవైపు ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నా సీఎం సిద్దరామయ్యకి ఆదరణ తగ్గకపోవడం కాంగ్రెస్కు అదనపు బలాన్ని కలిగిస్తోంది.

రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై పీపుల్స్ పల్స్ రీసెర్చ్ సంస్థ విస్తృతంగా నిర్వహించిన సర్వేలో రాష్ట్రంలో సిద్దరామయ్య సర్కారై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని స్పష్టమవుతోంది. ఏదేనీ ప్రభుత్వం విజయవంతం కావాలంటే ఆ ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయాలి, అధికారంలో ఉన్న పార్టీలో ఐక్యత ఉండాలి, అన్ని సామాజిక వర్గాలతో ఆ పార్టీ సామరస్యంగా ఉండాలి. ఈ మూడు సూత్రాలను అనుసరిస్తే ఆ ప్రభుత్వానికి ప్రజాదరణలో ఎదురుండదు. రానున్న మూడేళ్లలో ఈ మూడు సూత్రాలను పాటించడంలో సిద్దరామయ్య ప్రభుత్వం విజయవంతమైతే ప్రజలకు చేరువ కావచ్చు. లేకపోతే మరింత ప్రజాదరణ కోల్పోయే అవకాశాలుంటాయి.



# లిక్కర్ కేసులో జగన్‌కు జైలు తప్పదు


- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు



**కడప, మే23( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో కాకరేపుతోన్న లిక్కర్ స్కాం కేసులో ప్రభుత్వ విప్, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. లిక్కర్ స్కాం కేసులో మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు.. రాష్ట్ర పరిస్థితి, లిక్కర్ స్కాంకు సంబంధించి మాజీ సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్న ఆయన.. వైఎస్ జగన్ గత ఐదేళ్లలో చేసిన అప్పులు ప్రస్తుత రాష్ట్ర పరిస్థితికి అద్దం పడుతోందన్నారు.. అయినా, బీజేపీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిందని వెల్లడించారు.ఈ కేసులో జగన్ తప్పించుకోలేరని, వైఎస్ జగన్ జైలుకెళ్లడం, చిప్పకూడు తినడం తప్పదని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తప్పదని జోస్యం చెప్పారు.. లిక్కర్ కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జైలు కెళ్లడం ఖాయం.. జైలుకెళ్లడం తప్పదని తెలిసే జగన్ నిత్యం మీడియా ద్వారా మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు అంటూ సెటైర్లు వేశారు.లిక్కర్ స్కాం కేసుపై తాజాగా స్పందించిన వైఎస్ జగన్.. లిక్కర్ స్కాం అంటూ బేతాళ కథలు చెబుతూ.. అక్రమ కేసులు, అరెస్టులతో ప్రతీకార రాజకీయాలకు దిగారని మండిపడ్డిన విషయం విదితమే.. విద్యుత్ దగ్గరి నుంచి ఇసుక దాకా ప్రతీ దాంట్లోనూ స్కాం జరుగుతోందని, ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు .

# జ్యోతి మల్హోత్రా... సిరాజ్...

- డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయి..



**హైదరాబాద్, మే23( వెలుతురు):**
ఉగ్రవాదులకు సహకరించారు.. ఉగ్రవాద అనుబంధ సంస్థలతో కార్యకలాపాలు నెరిపారు.. మనదేశంలో సున్నితమైన ప్రాంతాల సమాచారాన్ని చేరవేర్చారు అనే అభియోగాలతో కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, ఏపీలోని విజయనగరానికి చెందిన సిరాజ్ పై దృష్టి సారించాయి. దీంతో వారిద్దరి అసలు పన్నాగం బయటపడింది. వీరిద్దరూ కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారుల విచారణలో ఉన్నారు. అధికారుల విచారణలో వీరికి సంబంధించిన కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా వీరి బ్యాంకు ఖాతాలలో భారీగా నగదు ఉండడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సాధారణంగా ఇలాంటి వ్యవహారాలకు పాల్పడేవారు బినామీ ఖాతాలతో ఆర్థిక వ్యవహారాలు కొనసాగిస్తారు. కానీ జ్యోతి మల్హోత్రా, సిరాజ్ తమ పేరుతోనే బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తుండడం విశేషం. పైగా బ్యాంకు ఖాతాలలో భారీగా నగదు ఉండడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది.జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ ఐఎస్ఐ లో పనిచేసే వ్యక్తితో కొనసాగించిన వాట్సాప్ చాట్ బయటికి వచ్చింది. తనని పెళ్లి చేసుకోవాలని జ్యోతి అతని కోరినట్టు ఆ చాట్ లో ఉంది. అంతేకాదు తనకు ఇస్లామాబాద్ అంటే చాలా ఇష్టమని.. ఇస్లామాబాద్ నగరాన్ని విడిచిపెట్టి రావడం తనకు ఇష్టం లేదని ఆ చాట్ లో జ్యోతి కోరడం విశేషం. మరోవైపు ఐసీస్ అనే ఉగ్రవాద సంస్థ కోసం పని చేస్తున్న సిరాజ్ వ్యవహారం కూడా కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులకు తెలియడంతో విజయనగరంలో కలకలం నెలకొంది. ఇక సిరాజ్ ను అదుపులోకి తీసుకున్న అధికారులు అతడిని విచారిస్తున్నారు. అతడి బ్యాంక్ ఖాతాలో భారీగా నగదు ఉండడంతో అధికారులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నారు. స్థానికంగా ఉన్న డిసిసిబి లో అతడికి ఖాతా ఉంది. అందులో దాదాపు 50 లక్షల వరకు నగదు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నగదును విత్ డ్రా చేయడానికి సిరాజ్ తల్లిదండ్రులు ప్రయత్నించగా.. బ్యాంకు అధికారులు కుదరదని చెప్పారు.సిరాజ్, జ్యోతి కి దుబాయ్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఖాతాలలో నగదువేశారు అని తెలుస్తోంది. అయితే దుబాయిలో వీరికి నగదు వేసిన వ్యక్తులు ఎవరు? విడతలవారీగా లక్షలకు లక్షలు నగదు ఎందుకు వేశారు? ఆ నగదుతో వీరు మనదేశంలో ఎలాంటి కుట్రలకు శ్రీకారం చుట్టారు? అనే కోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే జ్యోతి గురించి.. సిరాజ్ గురించి అధికారులు కీలక విషయాలు రాబట్టారు. లోతుగా దర్యాప్తు చేస్తే ఇంకా కీలక సమాచారం బయటకు వస్తుందని తెలుస్తోంది. అయితే ఇప్పటికే దర్యాప్తు సంస్థల అధికారులు వీరికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

# గన్నవరం నుంచి కొత్త విమాన సర్వీసులు

**విజయవాడ, మే23( వెలుతురు):**
గన్నవరం విమానాశ్రయం లో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఎయిర్ పోర్ట్ అడ్వైజరి కమిటీ చైర్మన్ ఎంపీ బాలశౌరి, వైస్ చైర్మన్ ఎంపీ కేశినేని శివనాథ్, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు, కలెక్టర్ లక్ష్మీశా తదితరులు పాల్గోన్నారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాద్ మాట్లాడుతూ గన్నవరం ఎయిర్పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎయిర్పోర్ట్ అభివృద్ధి పనులపై సమీక్షించాం. భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ మేనేజ్మెంట్పై చర్చించి ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి కొత్త సర్వీసులు ఏర్పాటు చేస్తున్నాం. గన్నవరం నుంచి దేశ,విదేశాలకు కొత్త సర్వీసులు రాబోతున్నాయి. కొత్త సర్వీసులు పెంచాలి అని ఎయిర్లైన్స్ ను కోరడం జరిగింది. త్వరలో కొత్త టెర్మినల్ ప్రారంభం అవుతుంది. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల టెర్మినాల్ పనులు లేట్ అయింది. ఎయిర్పోర్ట్ లో 12 డిజైన్స్ మార్చాం. కూచిపూడి నృత్య భంగిమలు, మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా గన్నవరం ఎయిర్పోర్ట్ డిజైన్ ఉండబోతుందని అన్నారు.



# దౌత్య యుద్ధం మొదలైంది

**న్యూఢిల్లీ, మే23( వెలుతురు):**
పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్, యూఏఈకి బయల్దేరాయి.



సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు.

శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

33 దేశాల ఎంపిక..

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

దౌత్య యుద్ధం లక్ష్యాలు

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

దౌత్య కార్యక్రమంలో సవాళ్లు..

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

**ముంబై, మే23( వెలుతురు):**
భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదారులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది.మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల.. అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా.ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది.తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద



ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. MSAMB ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, PPQ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది.లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని USDA నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు.ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్స్‌లు ఌ- 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని MSAMB నివేదించింది.భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది. అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి.ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. FY24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి. ఉత్తర భారత రకాలైన రాస్పురి, లాంగ్రా, చౌసా, దశేరి ఇర్రేడియేషన్ చికిత్స కోసం కూడా అనుమతి పొందాయి.

# హడావిడిగా నోటీసులు ఎందుకు...

**హైదరాబాద్, మే23( వెలుతురు):**
తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నేతల టార్గెట్‌గా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ ముగ్గురు విషయంలో కీలక అస్త్రం లభించడంతో..ప్రయోగించేందుకు రంగం సిద్ధమైందన్న టాక్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టార్గెట్‌గా ఉచ్చు బిగించేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందట.భాగంగానే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణకు పిలవాలని సర్కార్ నిర్ణయించిందట. అందుకే ఆఘమేఘాల మీద జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరుకావాలంటూ ఈ ముగ్గురికి విడి విడిగా నోటీసులు జారీ చేసిందట. ఇంత హడావుడిగా నోటీసులు ఎందుకు జారీచేసింది..? దాని వెనుక అసలేం జరిగిందన్న దానిపై ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం గతేడాది మార్చిలో జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించింది. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్ కు ప్రభుత్వం గడువు విధించింది. కానీ నేటికీ విచారణ పూర్తికాకపోవడంతో ఇప్పటివరకు ఐదుసార్లు గడువు పెంచింది. విచారణలో భాగంగా కమిషన్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అధికారులందరిని పిలిచి బహిరంగ విచారణ చేసింది.అలాగే ప్రజల నుంచి కూడా సమాచారం సేకరించింది. చివరకు ఐఏఎస్‌లను సైతం బహిరంగ విచారణ చేసింది. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ



అథారిటీ..ఎన్‌డీఎస్ఏ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సైతం నివేదికలు ఇచ్చాయి. వీటన్నింటి ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ నివేదికను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ ఇంతలో ఆల్ ఆఫ్ సడెన్‌గా ప్రభుత్వం మరో రెండు నెలల గడువు పెంచుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ గడువు మరోసారి పెంచడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పొలిటికల్ లీడర్లను విచారించాలన్న ఆలోచనలో భాగంగానే గడువు పెంచారనే చర్చ నడుస్తోంది. కమిషన్ విచారణలో భాగంగా ఐఏఎస్‌లు..పూర్తిగా గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే పనిచేశామని వివరణ ఇచ్చారు. దీంతో అప్పట్లోనే పొలిటికల్ లీడర్లను కూడా విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. కానీ లీగల్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కమిషన్ ఆ ఆలోచనను విరమించుకుంది. ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ నివేదికలతో పాటు ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా రిపోర్ట్ ఇవ్వాలని భావించింది. కానీ తాజాగా తన ఆలోచనను మార్చుకున్న కమిషన్..పొలిటికల్ లీడర్లను సైతం విచారణకు పిలవాలని డిసైడ్ అయిందట. అందుకే ప్రాజెక్టు నిర్మాణంలో భాగ స్వామ్యమైన ఈ ముగ్గురిని విచారణ చేయకపోతే..అసంపూర్తిగా ఉంటుం దనే ఆలోచనతో ఓ నిర్ణయానికి వచ్చిన కమిషన్ తాజాగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది కమిషన్.మొత్తంమీద ప్రతిపక్షానికి చెందిన ముగ్గురు కీలక నేతలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణ చేసేందుకు కాళేశ్వరం కమిషన్ సిద్ధం కావడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కినట్లు అయింది. విచారణకు రావాలని కమిషన్ అయితే ముగ్గురు నేతలకు నోటీసులైతే జారీచేసింది. కానీ ఆ ముగ్గురు నేతలు అసలు కమిషన్ ముందు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారే అవకాశం ఉంది. ఒకవేళ ముగ్గురు నేతలు గనుక కమిషన్ ముందు విచారణకు హాజరైతే..తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హాట్ హాట్‌గా మారనున్నాయి. మునుముందు ఈ వ్యవహారం ఎటువైపుకు దారితీస్తుందనేది చూడాల్సి ఉంది

https://epaper.velthuru.com
వెలుతురు

cinema

## కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం
# డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి



కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ÷ూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.



# రాజమౌళితో మహేశ్ మూవీ
## తదుపరి ఎవరంటూ అప్పడే ఊహాగానాలు

'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్ట్స్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.

# డైరెక్టర్ బాబీకి చిరు కానుక



మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.

# రాఘవేంద్రుడికి పుట్టనరోజు శుభాకాంక్షలు
## నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్

టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు-శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.



# మళయాళీ ఫోటో గ్రాఫర్ రాధాకృష్ణన్ మృతి



ప్రముఖ ఫోటోగ్రాఫర్, మలయాళీ చిత్రం 'చార్లీ'లో నటుడిగా మెప్పించిన రాధాకృష్ణన్ చాక్యాత్ (53) గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ముంబైలో నివసిస్తున్న రాధాకృష్ణన్ చాక్యాత్, గత రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ, సినీ రంగాల్లో తీరని లోటును సృష్టించిందని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా టాప్ టెన్ ఫోటోగ్రాఫర్‌లలో ఒకరిగా పేరుగాంచిన ఆయన, అనేక ప్రముఖ బ్రాండ్‌లకు ఫోటో షూట్‌లు నిర్వహించారు. అలాగే దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా తెరకెక్కిన 'చార్లీ' చిత్రంలో 'డేవిడ్' పాత్రతో రాధాకృష్ణన్ చాక్యాత్ నటుడిగానూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఫోటోగ్రఫీ, కెమెరా టెక్నిక్స్‌పై అనేక వర్క్‌షాప్‌లు, తరగతులు నిర్వహించి యువ ఫోటోగ్రాఫర్‌లకు స్ఫూర్తిగా నిలిచారు. అంతేకాకుండా, 'పిక్సెల్ విలేజ్' అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఫోటోగ్రఫీకి సంబంధించిన విలువైన సమాచారాన్ని పంచుకుంటూ లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించుకున్నారు. రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను ఆయన టీమ్ 'పిక్సెల్ విలేజ్ సంతాపం ప్రకటించింది. 'మా ప్రియమైన గురువు, స్నేహితుడు, ప్రేరణ అయిన రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నాము. మా ఫోటోగ్రఫీ ప్రయాణంలో ఆయన ఒక మార్గదర్శి. ప్రపంచాన్ని లెన్స్ ద్వారా ఎలా చూడాలి, దాని ఆత్మను ఎలా బంధించాలో ఆయన మాకు నేర్పించారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, ఆయన ఉనికితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము' అని 'పిక్సెల్ విలేజ్' ఒక ప్రకటనలో పేర్కొంది.

# కార్తిక్ రాజు హీరోగా 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' చిత్రం ప్రారంభం

రీసెంట్ సెన్సేషన్ 'అనగనగా' ఫేమ్ కాజల్ చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి , రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (KNR), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా.. హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్ కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. అనంతరం దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూ.. 'ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్‌గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980 లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కార్తిక్ రాజు, కాజల్ చౌదరితో ఈ సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. మా నిర్మాత గాలి కృష్ణ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. ఈ రోజు మా కోసం వచ్చిన సురేష్ బాబు గారు, తమ్మారెడ్డి గారు, భీమనేని శ్రీనివాసరావు గారు, క్రాంతి మాధవ్ గారు, చైతన్య గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అని వివరించారు. ఇదివరకు దర్శకుడు రాజా దుస్సా హన్సికతో '105 మినిట్స్' అనే ఓ ప్రయోగాత్మక చిత్రాన్ని తీసి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. హీరో కార్తిక్ రాజు మాట్లాడుతూ.. '80వ దశకంలో జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. కాజల్ చౌదరి ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఆమెతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కథను నాకు ఇచ్చిన మా దర్శకుడు రాజా దుస్సా, నిర్మాత గాలి కృష్ణ గారికి థాంక్స్. మున్ముందు మా సినిమా నుంచి మరిన్ని అప్డేట్‌లు వస్తాయి" అని అన్నారు. కాజల్ చౌదరి మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. కథ చాలా బాగుంటుంది. ఇదొక యూనిక్ స్టోరీ. మంచి టీంతో పని చేస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం నా మీద ఎంతో ప్రేమను కురిపిస్తున్నారు. ఈ చిత్రంతోనూ నన్ను ఆదరిస్తారని కోరుకుం టున్నాను' అని అన్నారు. ఈ చిత్రంలో కార్తిక్ రాజు, కాజల్ చౌదరి, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, సురభి ప్రభావతీ, శ్రీధర్ రెడ్డి, ప్రభావతీ, అభయ్, ఫణి, పద్మ, కీర్తిలత తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తుండగా, కాసర్ల శ్యామ్ సింగిల్ కార్డ్ తో పాటలు రాస్తున్నాడు.



# సెన్సార్ బోర్డుపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన రామ్ గోపాల్ వర్మ

ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాల్లో అసభ్య పదజాలం, సెన్సార్ బోర్డు తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా ఓ పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్జీవీ, పలు అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు. "సినిమాల్లో బూతులు ఉండకూడదని చాలా మంది వాదిస్తుంటారు. సెన్సార్ బోర్డు కూడా అనేక నిబంధనలు విధిస్తోంది. సినిమాల్లోనే ఇదంతా ఉన్నట్లు మాట్లాడుతున్నారు" అని ఆర్జీవీ అన్నారు. "ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. వాటిలో పోర్న్ వీడియోలు, అత్యంత హింసాత్మక దృశ్యాలు సులువుగా చూస్తున్నారు. అలాంటప్పుడు, వినోదం కోసం తీసే సినిమాల్లో ఇది ఉండొద్దు, అది చూపించొద్దు అనడం ఎలా సమంజసం? ఫోన్లో చూస్తే తప్పు లేనప్పుడు, పెద్ద తెరపై బూతులు చూస్తే తప్పేంటి? ఇలాంటి ఆంక్షలు పెట్టడం నిజంగా అర్థం లేని పని" అని ఆయన అభిప్రాయపడ్డారు. సెన్సార్ బోర్డు పనితీరుపై మండిపడుతూ, "సెన్సార్ బోర్డ్ అనేది ఎప్పుడో కాలం చెల్లిపోయింది (ఎక్స్‌పైర్ అయిపోయింది). అదొక స్టుపిడ్ థింగ్" అంటూ ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ముక్కుసూటిగా మాట్లాడటం, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఆర్జీవీకి కొత్తేమీ కాదు. అయితే, ఈసారి ఏకంగా సెన్సార్ బోర్డునే ఆయన తప్పుబట్టడం గమనార్హం. ఈ వ్యాఖ్యలపై సెన్సార్ బోర్డు ఎలా స్పందిస్తుందో చూడాలి.



## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం



**ఒంగోలు,మే 23( వెలుతురు):**
ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు– వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు– చేసుకుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు– పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

## మైసూర్ పాక్‌లో ..పాక్ మాయం !

- ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక
- మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం



**జయపుర,మే 23( వెలుతురు):**
మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్యర్యంగా ఉన్నా..ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నింటికీ శ్రీ చేరింది. పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు. రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు–.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్కానుంది.

## ధైర్యంగా పనిచేయండి

- మీ వెంటే నేను ఉంటానన్న పరిటాల శ్రీరామ్

**అనంతపురం,మే 23( వెలుతురు):**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పరిటాల శ్రీరామ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజవర్గం మినీ మహానాడులో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. యుద్ధం చేయాల్సి వచ్చినప్పుడు అర చెయ్యే ఆయుధం అవుతుందన్నారు.. సమయం మించి పోలేదు.. ఇంకా నాలుగేళ్ల సమయం ఉందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ధర్మవరం నాకు చాలా ఓపిక నేర్పించిందన్న ఆయన.. కానీ, నాలో ఉన్న ఒరిజనల్ అలానే ఉందన్నారు.. పొద్దు మునగాలంటేనే సమయం పడుతుంది.. ఎందుకు మీరు డీలా పడిపోతున్నారు..? అని ప్రశ్నించారు.. మీరు తప్పి చేసినా, ఒప్పు చేసినా మీ వెంటే ఉంటాను.. నా వెంట నడిచిన వచ్చిన వారినెవర్ని మర్చిపోలేదు అంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.. ఎవర్ని చూసో భయపడాల్సిన పని లేదు.. గ్రామాల్లో ధైర్యంగా పనిచేయండి అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. టీడీపీ సీనియర్ నేత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్.. కాగా, గత ఎన్నికల్లో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని బావించారు పరిటాల శ్రీరామ్.. ఆ నియోజకవర్గంపై కేంద్రీకరించి పనిచేశారు.. అయితే, కూటమి పొత్తుల్లో భాగంగా.. ఈ స్థానాన్ని బీజేపీకి కేటాయించారు చంద్రబాబు నాయుడు.. దీంతో, ఆ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ– చేసిన సత్యకుమార్ యాదవ్.. విజయం సాధించారు.. ఆ తర్వాత చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు.. అయితే, ధర్మవరం నియోజకవర్గం మహానాడులో ఇప్పుడు పరిటాల శ్రీరామ్ చేసిన వ్యాఖ్యలు చర్చగా మారాయి..

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

- వేకువ జాము కావడంతో తప్పిన ముప్పు

**విశాఖపట్టణం,మే 23( వెలుతురు):**
ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్ఎంఎస్–2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷–లాంట్ ఎస్ఎంఎస్–2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమయానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె



చేపట్టారు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు– ప్రకటించాలన్న డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగారు. మరోవైపు కార్మికులకు మద్దతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతోపాటు– వారి డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు.

# చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

- కస్టీ విచారణకు తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్,మే 23( వెలుతురు):**
చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు– కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్ గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కుంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు– తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు




పారిపోయాడంటూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో శ్రవణ్ రావుకు సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో శ్రవణ్ రావుతో పాటు ఆయన భార్య స్వాతి రావును కూడా చేర్చారు. ఈ కేసులో శ్రవణ్ రావు భార్య ఏ4 నిందితురాలిగా ఉన్నారు. ఈ కేసులో మరింత సమాచారం రాబట్టేందుకు నిందితుడిని ఐదురోజుల పాటు– కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. వాదనలు విన్న న్యాయస్థానం నిందితుడిని ఒక్క రోజు పాటు– కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో నేడు శ్రవణ్‌రావును పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 5:30 గంటల వరకు శ్రవణ్ రావును విచారణ జరుపనున్నారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసిన తర్వాత జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.

# ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు

- బిసలిలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి
- క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి
- కేంద్రమంత్రి జోషితో చర్చించిన చంద్రబాబు
- ట్విట్టర్ ద్వారా వివరాలు వెల్లడించిన సిఎం

**న్యూఢిల్లీ,మే 23( వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ– అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు– వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు– క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు– చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,



పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సీడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024–29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టు–కుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటు–లోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ–నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు–, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు

- పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత
- వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం

**విజయవాడ,మే 23( వెలుతురు):**
నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ప్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు– వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు




వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com